# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 204 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 01- ఆగస్టు - 2025


## శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద



### సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం..

## న్యాయమూర్తికి కృతజ్ఞతలు



- చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.
- సుప్రీంకోర్టు నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని కేటీఆర్

హైదరాబాద్ : తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

### విద్యుత్ రంగంలో సంస్కరణలకు

# సీఎం ఆదేశాలు

- కొత్త డిస్కమ్ ఏర్పాటు చేయండి: సీఎం రేవంత్ రెడ్డి
- కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని
- ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ఇతర శాశ్వత ఉచిత విద్యుత్ పథకాలను తీసుకురావాలని సూచించారు.
- సచివాలయం కోసం శాఖతో సమన్వయం చేసుకుని సోలార్ షెడ్లతో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లకు ఆదేశించారు.



మిగతాది 2లో

హైదరాబాద్ : రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలను సమర్థంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ రంగాన్ని పునఃవ్యవస్థీకరించేందుకు అవసరమైన సంస్కరణలను చేపట్టాలని, ఇందులో భాగంగా కొత్తగా ఒక ప్రత్యేక డిస్కమ్ (డిస్ట్రిబ్యూషన్ కంపెనీ)ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడే డిస్కమ్ పరిధిలో వ్యవసాయ విద్యుత్, ఉచిత గృహ విద్యుత్ (200 యూనిట్ల వరకు),

## ఆ భూములను తిరిగి స్వాధీనం

- ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ
- వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నీటిపారుదల శాఖ భూములపై ఆక్రమణలను తొలగించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని, మళ్లీ ఆక్రమణలు జరగకుండా కంచెలు వేయాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ, మరియు ఆర్అండ్ఆర్ శాఖల అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. వందల కోట్ల రూపాయల విలువైన నీటిపారుదల భూములపై ఆక్రమణలను సహించబోమని స్పష్టం చేశారు.

### రైతులతో కలిసి వరి నాట్లు వేసిన విద్యార్థులు

ఈ భూములను కంచెలతో రక్షించి, వెంటనే తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. భూముల రక్షణలో ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను పరిష్కరించడానికి నీటిపారుదల శాఖ కోసం ప్రత్యేక జీపీని నియమించాలని అడ్వొకేట్ జనరల్‌ను కోరారు. హైదరాబాద్‌లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మరియు మిగతా..2లో

## సీఎం చంద్రబాబుతో కలిసి సింగపూర్‌లో పర్యటించిన మంత్రి లోకేశ్



పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని నింపడంలో విజయవంతమైన మంత్రి

ఆంధ్రప్రదేశ్ అనుకూలతలను తెలియజేయడంలో సఫలం

అమరావతి :రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబుతో కలిసి రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చేసిన సింగపూర్ పర్యటన విజయవంతమైంది. నాలుగురోజుల పర్యటన ముగించుకొని గురువారం ఉదయం రాష్ట్రానికి బయలుదేరిన మంత్రి లోకేశ్‌కు అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. మిగతా..2లో

## జగన్ పర్యటనలో తొక్కిసలాట

# కానిస్టేబుల్ కు గాయాలు

- నెల్లూరు జైలులో కాకాణి గోవర్ధన్‌రెడ్డితో జగన్ ములాఖత్
- జగన్ పర్యటన సందర్భంగా హల్?చల్ చేసిన ఆ పార్టీ శ్రేణులు
- తొక్కిసలాటలో కానిస్టేబుల్ మాలకొండయ్యకు గాయాలు



అమరావతి: వైఎస్సార్సీపీ అధినేత జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు హల్?చల్ చేశారు. పోలీసుల ఆంక్షలు ఉల్లంఘించారు. హెలికాప్టర్‌లో నెల్లూరుకు చేరుకున్న జగన్ నేరుగా సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ములాఖత్ అయ్యారు. జైల్లోకి ముగ్గురుకి మాత్రమే పోలీసులు అనుమతి ఇచ్చారు. కాకాణితో ములాఖత్ ముగిసిన తరువాత నెల్లూరు నగరంలోని

## అమరావతి బ్యూటిఫికేషన్‌పై సీఎం ఫోకస్..

# అధికారులకు కీలక ఆదేశాలు

- ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది.
- విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి
- గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు.




అమరావతి : ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం మరింత ఫోకస్ పెట్టింది. ఇప్పటికే పెట్టుబడులు కోసం విదేశాల్లో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రావాలని పలు కంపెనీలను ఆహ్వానించారు. ఇటీవల సింగపూర్ కు వెళ్లిన ఆయన అక్కడి జరిగిన అభివృద్ధిని పరిశీలించారు. ఈ మేరకు తమ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అక్కడి ప్రతినిధులను కోరారు. విశాఖలో జరిగే సమ్మిట్‌లో పాల్గొనాలని సింగపూర్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి వచ్చిన సీఎం చంద్రబాబు.. తాజాగా పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథితో సమీక్ష నిర్వహించారు.

### తెలిసే తప్పులు చేశాం.. పోలీసుల విచారణలో డా.నమ్రత సంచలన విషయాలు మిగతా..2లో

## జగన్ నెల్లూరు పర్యటనపై హెూంమంత్రి అనిత స్పందన

నెల్లూరు వచ్చిన జగన్

పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం

బంగారుపాళ్యం వీడియోలను నెల్లూరు పర్యటన వీడియోలుగా చూపిస్తున్నారని ఆరోపణ




వైసీపీ అధినేత జగన్ నెల్లూరు పర్యటనపై రాష్ట్ర హెూంమంత్రి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శనలు చేస్తున్నారని అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనలకు తాము అభ్యంతరం చెప్పబోమని, అయితే వైసీపీ సరైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆరోపించారు. తగిన సమాచారం అందిస్తే, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. మిగతా..2లో

## తేరుకోకముందే మరోసారి భారీ భూకంపం

భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

8.7 తీవ్రతతో కూడిన శక్తివంతమైన భూకంపం సంభవించింది.



రష్యాలో మరోసారి భారీ భూకంపం సంభవించింది. కురిల్ ఐలాండ్‌లో గురువారం భూమి కంపించింది. భూకంపం తీవ్రత రిక్టరు స్కేలుపై 6.5గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. మిగతా..2లో

# ట్రంప్ వ్యాఖ్యల్ని సమర్థించిన రాహుల్..!

- దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది.
- రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి.
- పార్లమెంట్లో ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై చర్చ కోరిన రాహుల్..



భారత్ ను ఉద్దేశించి డెడ్ ఎకానమీ అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై దేశంలో రాజకీయ దుమారం రేగుతోంది. ట్రంప్ వ్యాఖ్యలతో కేంద్రం ఇరుకునపడింది. ఓవైపు భారతీయ వస్తువులపై 25 శాతం పన్నులు విధించడంతో పాటు అదనంగా జరిమానాలు కూడా విధిస్తున్నట్లు చేసిన ప్రకటనతో కేంద్రానికి షాక్ తగిలింది. అనంతరం రష్యా ఆయుధాలు, చమురు కొంటున్న భారత్ ను ఉద్దేశించి ఈ రెండు దేశాలవి చచ్చిన ఆర్థిక వ్యవస్థలని, తన తాజా నిర్ణయంతో ఈ రెండు దేశాలూ మరింత దిగజారడం ఖాయమంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కేంద్రానికి మరింత షాకిచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలపై మిగతా..2లో

### భారత ప్రయోజనాలు కాపాడేందుకు

# అన్ని చర్యలు తీసుకుంటాం

## ట్రంప్ సుంకాలపై కేంద్రం వివరణ

- అమెరికా సుంకాలపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వివరణ
- “భారత్?లోని నైపుణ్యం కలిగిన ప్రతిభావంతులైన శ్రామిక శక్తి దేశ ఆవిష్కరణ, పోటీతత్వాన్ని నడిపిస్తోంది.



ఢిల్లీ : భారత్? తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. అమెరికా సుంకాలు విధించడంపై పార్లమెంట్‌లో వివరణ ఇస్తూ, ఆ దేశం విధించిన సుంకాల పర్యవసానాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తుందని పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమ, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు

# సంపాదకీయం

## కట్టని కాళేశ్వరమే బనకచర్ల

జీవధార జగడాలు జటిలమైనవి. నీటి పంపకాలలో పక్షపాతాలు ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించాయి. వేరుపడిన దశాబ్దం అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన గోదావరి%-%బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు (లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్) ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల ఘర్షణలు పునఃప్రారంభమయ్యే పరిస్థితిని కల్పించింది. రైతులు సమృద్ధ సాగునీటి వసతిని కోరుతున్నారు. వారి ఆరాటం రాజకీయవేత్తలకు మరొక మెగా ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ఆరంభించేందుకు ఆలంబన అయింది. బనకచర్ల ప్రాజెక్టు ఏమిటి? అది ఆంధ్రప్రదేశ్ కాళేశ్వరం! తెలంగాణలో కట్టిన కాళేశ్వరం, ఆంధ్రలో ప్రతిపాదిత బనకచర్ల మధ్య పోలికలు కొట్టొచ్చినట్టు కనిపిస్తాయి. తొమ్మిది దశలవారీగా నీటి పంపింగ్, ఇంచుమించు 400 కిలోమీటర్ల దూరానికి బదలాయింపు, కాలువలు, సొరంగాలు, 150 టీఎంసీలకు పైగా నీటి నిల్వ చేసే భారీ జలాశయాలు. రెండిటి నిర్మాణ వ్యయ అంచనా కూడా సమస్థాయిలో ఉన్నది. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే ప్రాజెక్టులివి. భారీ ప్రాజెక్టులు, వాటిని మించిన మహా భారీ ప్రాజెక్టులు నిర్మించడమనే ప్రక్రియ అప్రతిహతంగా సాగిపోతోంది. నిర్మాణ వ్యయాలు పోటా పోటీగా పెరిగిపోతున్నాయి. ఈ పోటీ సుడిలో బనకచర్ల లాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు చిక్కుకున్నాయి. వ్యవస్థాపిత ప్రమాణాలు, ఆర్థిక తర్కాన్ని ఈ ప్రాజెక్టులు పరిగణనలోకి తీసుకోవు. పర్యావరణ వ్యవస్థల పరిరక్షణను పట్టించుకోవు. పుట్టని తరాల వారిపై పడుతున్న భారం గురించి కించిత్ ఆలోచన కూడా ఉండదు. ఈ పరిణామాలు మినహాయింపుగా కాకుండా ఒక సాధారణ ప్రమాణంగా వాటిల్లుతున్నాయి. ప్రాజెక్టు పరిమాణం ఎంత భారీగా ఉంటే అంత మంచిది, నిర్మాణ వ్యయం ఎంత అధికంగా ఉంటే అంత ప్రయోజనకరం. కాళేశ్వరం, బనకచర్ల కథ ఒకటే. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికాలో సైనిక%-% పారిశ్రామిక వర్గాల కుమ్మక్కుతో ఆయుధోత్పత్తి పరిశ్రమలు విస్తరిల్లినట్టుగా ఇప్పుడు మన దేశంలో రాజకీయ వర్గాలు%-% బిల్డర్లు, ఇంజనీరింగ్ సంస్థల కుమ్మక్కుతో మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్టుల నిర్మాణం పెచ్చరిల్లిపోతోంది. సమస్త వ్యవస్థాపిత ప్రమాణాలు, నియమ నిబంధనలు, నదీ జల పంపకాల ఒప్పందాలు, వ్యయ ప్రయోజన తర్కాన్ని భూస్థాపితం చేసేందుకు ఆంధ్ర, తెలంగాణ, గోదావరి ఎగువ రాష్ట్రాలు, భారత ప్రభుత్వం, కేంద్ర జల సంఘం ఏకీభవిస్తేనే బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం సుసాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు ఎప్పటికైనా ఒక రూపు తీసుకుంటే, అంతర్ రాష్ట్ర ఒప్పందాలను లక్ష్య పెట్టకుండా తమకు తోచిన రీతిలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టేందుకు అన్ని రాష్ట్రాలనూ పురిగొల్పుతుంది. రాయలసీమ రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు బనకచర్ల నిర్మించాల్సిన అవసరం లేదు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యి, నీటి సరఫరా మొదలైనా నిర్వహణ వ్యయం పంట దిగుబడుల విలువ కంటే అధికంగా ఉంటుందని చెప్పేందుకు పెద్ద తెలివితేటలు అవసరం లేదు. నీటి సరఫరా వ్యయం ఎకరానికి రూ.50వేలకు మించి ఉంటుందని ఇప్పటికే కొంతమంది లెక్క కట్టారు. బనకచర్ల నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించినా అది ఆంధ్రా ప్రజలకు పెద్ద భారమవుతుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన 200 టీఎంసీల నీరు అందుబాటులో లేదుబీ సముద్రానికి తరలిపోయే నీరు ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాతిపదిక కాదుబీ సీడబ్ల్యూసీ ఈ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితులలోను అనుమతినివ్వబోదుబీ సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టలేదుబీ అనుమతి లేకుండానే నిర్మాణాన్ని ఆరంభించిన పక్షంలో ఎగువ రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది. సముద్రం లోకి వృథాగా పోతున్నాయని చెబుతున్న 3000 టీఎంసీల నీటిలో ఎగువ రాష్ట్రాలు వివిధ కారణాల వల్ల ఉపయోగించుకోని జలాలు కూడా ఉన్నాయనేది విస్మరించకూడదు. వరద జలాలు అన్న భావనే లేదు. నదుల్లో ప్రవహించే నీటిని అడ్డుకోవడం, ఉపయోగించుకోవడం కుదరదు. ఈ కారణంగానే సీడబ్ల్యూసీ ఆయా నదుల్లో లభ్యమయ్యే నీటికి సంబంధించి అంచనాలు వేసి, పరీవాహక ప్రాంత రాష్ట్రాలకు కేటాయింపులు జరుపుతోంది. బనకచర్ల ప్రస్తుత అంచనా వ్యయం రూ.80,000 కోట్లు. అంతిమంగా ఇది రూ.1,50,000 కోట్లకు పెరగవచ్చు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని మరింత అర్థవంతంగా, మరింత ప్రయోజనకరమైన ప్రాజెక్టులకు వినియోగించాలి. తెలంగాణ రాష్ట్రం తప్పకుండా బనకచర్లను వ్యతిరేకిస్తుంది. అయితే అది తమ న్యాయబద్ధమైన వ్యతిరేకతలను సీడబ్ల్యూసీ అధికార పరిధిలో వ్యక్తం చేయాలి. ప్రజల వద్దకు ఈ సమస్యను తీసుకుపోయి భావావేశాలను రెచ్చగొట్టడం మంచిది కాదు. బనకచర్లపై వ్యతిరేకత వ్యక్తం చేసేందుకు వ్యవస్థాపిత ప్రమాణాలు, వేదికలు ఉన్నాయి.

# సకాలంలో ఐసీజే హితవు



విజయం గ్యారెంటీగా దక్కుతుందంటేనే పోరాడాలన్న దృక్పథం ఉంటే ఈ ప్రపంచం ఇంతగా మారేది కాదు. ప్రగతి బాటన పయనించేది కాదు. యుద్ధాల్లో గెలిచేవీ ఉంటాయి, ఓటమికి తలవంచేవీ ఉంటాయి... పోరు మాత్రం ఆగొద్దని పసిఫిక్ మహాసముద్ర మారుమూల ప్రాంతంలో 300 ద్వీప సమూహాలతో కూడిన ఒక చిన్న దేశం ఫిజీలో సంకల్పం చెప్పుకున్న 27 మంది విశ్వ విద్యాలయ విద్యార్థులు రాజేసిన ఉద్యమం అంతర్జాతీయ న్యాయస్థానం(ఐసీజే) ఎన్నదగ్గ తీర్పు నివ్వటానికి దోహదపడింది. వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ బాధ్యత అన్ని దేశాలకూ ఉంటుందనీ, ఈ ధరిత్రిని పరిరక్షించటం సకల దేశాల చట్టబద్ధ కర్తవ్యమనీ ఐసీజే వెలు వరించిన ఈ తీర్పు అందరినీ ఆలోచింపజేస్తోంది. తమ తమ దేశాల న్యాయస్థానాలనే బేఖాతరు చేస్తున్న ఏలికలు తామర తంపరగా పెరిగిన వర్తమానంలో, ఒక అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఏ దేశమైనా పట్టించుకుంటుందని, అమలు చేస్తుందని భావించటం దురాశే కావొచ్చు. ఆ తీర్పు కేవలం సలహా పూర్వకమైనదే. కానీ బాధ్యతా రహితంగా వాతావరణానికి చేటు తెచ్చే నిర్ణయాలు తీసుకుంటూ భూగోళపు మనుగడకే ముప్పు తెస్తున్న దేశాలపై నైతిక ఒత్తిడికి అది దోహద పడుతుంది. వాతావరణ మార్పుల కారణంగా ప్రమాదపుటంచుల్లో జీవనం సాగి స్తున్న ద్వీపకల్ప దేశాల గోడు ప్రపంచమంతా వినటానికీ, పర్యావరణ ఉద్యమకారుల ఆందోళనల వెనకున్న వాస్తవ స్థితిగతుల్ని ప్రజానీకం అర్థం చేసుకోవటానికీ అది తోడ్పడుతుంది. ఈకృషిలో పాలుపంచుకున్న వన్నీ ద్వీపకల్ప దేశాలు. భూతాపోన్నతి హెచ్చితే సముద్ర మట్టాలు పెరిగి ముందుగా మునిగే పసిఫిక్ మహాసముద్ర ప్రాంతానివి. భూగోళాన్ని 2050 కల్లా ఉద్గారాల రహితంగా మార్చాలన్న సంకల్పంతో 2015లో కుదిరిన ప్యారిస్ ఒడంబడికను అమెరికా బేఖాతరు చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తన తొలి ఏలుబడిలో ఒకసారి దీన్నుంచి బయటకొస్తున్నట్టు ప్రకటించగా, అటుతర్వాత వచ్చిన జో బైడెన్ ప్రభుత్వం మళ్లీ చేరింది. రెండోసారి వచ్చాక ట్రంప్ మళ్లీ ఒడంబడిక నుంచి నిష్క్రమించారు. బయటకు పోలేదన్న మాటేగానీ... ఒడంబడికపై సంతకాలు చేసిన ఇతర సంపన్న దేశాలు సైతం దాన్ని నీరుగార్చే విధంగానే ప్రవర్తిస్తున్నాయి. ఒడంబడిక నిర్దేశించిన లక్ష్యాలు ఉన్నతమైనవి. వాటిని చిత్తశుద్ధితో అమలుచేస్తే భూగోళం సురక్షితంగా ఉంటుంది. భూతాపంలో పెరుగుదలను 1.5 డిగ్రీల సెల్సియస్‌కే పరిమితం చేయాలని, 2050%-%100 మధ్య అన్ని దేశాలూ శిలాజ ఇంధనాల ప్రమేయం లేని ఆర్థిక వ్యవస్థల రూపకల్పనకు దోహదపడాలని ఒడంబడిక నిర్దేశిస్తోంది. ఉద్గారాల తగ్గింపు అంశంలో ఏ దేశం కార్యాచరణ ఏ విధంగా ఉన్నదో ప్రతి అయిదేళ్లకూ సమీక్షించాలని సూచించింది. ఆర్థిక స్తోమత అంతగా లేని దేశాలకు సంపన్న రాజ్యాలు చేయూతనివ్వాలని, హరిత ఇంధన సాంకేతికతలను చవగ్గా అందించాలని కూడా కోరింది. ఏం చేయాలో చెప్పిన ప్యారిస్ శిఖరాగ్ర సదస్సు ఎలా చేయాలో చెప్పలేదు. నిర్దిష్టమైన చర్యలకు కట్టుబడి ఉంటామని సంతకాలు చేసిన దేశాలు విఫలమైన పక్షంలో తీసుకోదగిన చర్యలేమిటో ప్రకటించలేదు. అందుకే ఆ ఒడంబడిక అమలు నత్తనడక నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐసీజే తీర్పు ప్రపంచ పౌరులందరిలో ఆలోచన రేకెత్తించి, తమ తమ దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావటానికి తోడ్పడుతుంది. ఎవరికీ పట్టని, ఎవరూ పరిగణనలోకి తీసుకోని ఈ సమస్య తీవ్రతను చాటడానికి తొలుత ఫిజీలోని దక్షిణ పసిఫిక్ విశ్వవిద్యాలయ విద్యార్థులు నడుం బిగించారు. ఒక తరగతి గదిలో చర్చగా మొదలైన ఈ అంశం వాతావరణ మార్పులపై పోరాడే పసిఫిక్ ఐలాండ్ స్టూడెంట్స్ ఫైటింగ్ క్లైమేట్ ఛేంజ్ (పీఐఎస్ఎఫ్‌సీసీ) అనే సంస్థ ఆవిర్భావానికి 2019లో అంకురార్పణ చేసింది. ఈ సంస్థ పసి ఫిక్ ద్వీపకల్ప దేశాలను ఒప్పించటంతోపాటు అలాంటి ప్రమాదం పొంచివుండే మరికొన్ని దేశాలు కూడా కలిసివచ్చేలా చేసింది. ద్వీపకల్ప దేశం వనౌతు ఇందుకు చొరవచూపింది. చూస్తుండగానే యూరప్, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు సైతం ఇందులో భాగస్వామ్యం తీసు కున్నాయి. వివిధ దేశాలతో మూడు రౌండ్ల చర్చల తర్వాత ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టే తీర్మా నంపై 105 దేశాలు సంతకం చేశాయి. ఐసీజే అభిప్రాయాన్ని కోరుతూ 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందటం, అది ఐసీజేకు చేరటం జరిగిపోయింది. నిజానికి ఒడంబడిక కుదిరేనాటికి వాతావరణ మార్పుల వల్ల పొంచివున్న ముప్పు గురించిన ప్రత్యక్షానుభవం ఈ స్థాయిలో లేదు. ఈ పదేళ్లలో ధనిక, బీద దేశాల తారతమ్యం లేకుండా అన్నిచోట్లా ప్రకృతి విపత్తులు విరుచుకుపడ్డాయి. లక్షలమంది ప్రాణాలు తీస్తున్నాయి. రుతువులు పూర్తిగా గతి తప్పాయి. ఏదోమూల అతివృష్టి, అనావృష్టి రివాజుగా మారాయి. తీవ్ర వాతావరణ మార్పుల వల్ల అంటురోగాల వ్యాప్తితోపాటు మానసిక వ్యాధులు సైతం పుట్టుకొస్తున్నాయని శాస్త్రవేత్తలు ఇటీవలే నిర్ధారించారు. కానీ సంపన్న దేశాల నిర్లక్ష్యం ఎలావుందో చెప్పుకోవటానికి నిరుడు అజర్‌బైజాన్ రాజధాని బాకూ నగరంలో జరిగిన 'కాప్%-%29' సదస్సే నిదర్శనం. ప్యారిస్ ఒడంబడికతో పడే ఆర్థిక భారాన్ని ఎలా సర్దుబాటు చేయాలన్న అంశంపై జరిగిన ఆ సదస్సుకు దాదాపు సంపన్న దేశాలన్నీ ముఖం చాటేశాయి. ఈ నేపథ్యంలో ఐసీజే వెలువరించిన తాజా తీర్పు ఈ బాపతు దేశాల కళ్లు తెరిపించటానికీ, వాతావరణం మరింత అధ్వాన్నం కాకుండా ఉండటానికీ దోహదపడుతుందని ఆశించాలి.

# తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు.. చట్టం ముందు నిలిచేనా..?




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285%ఏ%ను సవరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేష న్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయిం చింది. అయితే ఈ ప్రయత్నం రాజకీ యంగా ఆకర్షణీయమైనప్పటికీ, రాజ్యాంగబద్ధమైన పరిమితులు, సుప్రీంకోర్టు తీర్పులు, గత అనుభవాలు దీని చట్టపరమైన బలాన్ని సందేహాస్ప దంగా చేస్తున్నాయి.

### ఎంత చదివినా.. కొలువు కరువైతే..?

ఈ వ్యాసం బీసీ రిజర్వేషన్ల చరిత్ర, రాజ్యాంగ నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులు, తెలంగాణ జనాభా డేటా, తమిళనాడు మోడల్‌ను పరిశీలిస్తూ, సామాజిక న్యాయం కోసం సాధ్యమైన మార్గాలను సమగ్రంగా విశ్లేషిస్తుంది.

### చారిత్రక నేపథ్యం..

### కంపు కొడుతున్న ట్రంప్ వ్యాఖ్యలు..

భారత రాజ్యాంగం ఆర్టికల్ 38 ప్రకారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేయాలి. ఆర్టికల్ 15(4), 16(4)లు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇస్తాయి. అయితే, బీసీ రిజర్వేషన్ల చట్టపరమైన ప్రయాణం అనేక సవాళ్లను ఎదు ర్కొంది. మొదటగా చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు (1951), ఈ కేసులో తమిళనాడులో బీసీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు చెల్లవని తేల్చింది. దీనివల్ల ఆర్టికల్ 15(4)ను చేర్చేందుకు మొదటి రాజ్యాంగ సవరణ జరిగింది. ఇక అనంతరామన్ కమిషన్ (1970), బీసీలకు రిజర్వేషన్ల అమలుకు శాస్త్రీయ ఆధారాలను సిఫారసు చేసింది. అలాగే ఇందిరా సహానీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992) ప్రకారం, రిజర్వేషన్లు 50 శాతం సీలింగ్‌ను మించకూడదని, కులాన్ని బీసీల గుర్తింపుకు ప్రధాన ఆధారంగా పరిగణించ వచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కృష్ణమూర్తి కేసు (2010) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లకు 'ట్రిపుల్ టెస్ట్' (సమగ్ర సర్వే, శాస్త్రీయ డేటా, 50% సీలింగ్) నిబంధనను పేర్కొంది. జై శ్రీలక్ష్మణరావు పాటిల్ వర్సెస్ స్టేట్‌ఆఫ్ మహా రాష్ట్ర (2021) ప్రకారం మహారాష్ట్రలో మరాఠాలకు 16 శాతం రిజర్వేషన్ 50% సీలింగ్‌ను మించినందున రద్దు చేయబడింది. మహారాష్ట్ర స్థానికసంస్థల కేసు (2021) 27 శాతం బీసీ రిజర్వేషన్ కూడా సీలింగ్‌ను మించినందున కొట్టివేయబడింది.

### మా సమస్యలను పరిష్కరించండి!

### లేటైతే వీరికే ఎక్కువ నష్టం!

ప్రస్తుతం తెలంగాణరాష్ట్రంలో బీసీలకు ఇస్తున్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్, విద్య, ఉద్యోగ రంగాల్లో సముచిత రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ పార్టీనే ప్రభుత్వం ఏర్పచగా ఇచ్చిన హామి మేరకు 42 శాతం రిజర్వేషన్‌కు సవరణ ప్రయత్నం జరుగుతోంది, కానీ ఇది చట్టపరమైన సమీక్షలో నిలబడే అవకాశం తక్కువ. ఎందు కంటే రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేసినప్పటికీ, డేటా బయట పెట్టలేదు. రాష్ట్రంలో బీసీలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. అయితే, ఈ కుల గణన డేటా బహిర్గతం కాకపోవడం వల్ల, అత్యంత వెనుకబడిన కులాల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను గుర్తించడం కష్టం. అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్, ఎస్సీ (15.45%), ఎస్టీ (9.34%) రిజర్వేషన్లతో కలిపితే 66.79%కు చేరుతుంది, ఇది 50% సీలింగ్‌ను మించుతుంది. డేటా విడుదల చేయకపోవడంతో శాస్త్రీయ ఆధారాలు లేవని ఈ రిజర్వేషన్ చట్టపరమైన సమీక్షలో రద్దయ్యే ప్రమాదం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలు 12,900 గ్రామ పంచాయతీలకు పరిమితం. కానీ ప్రభుత్వం 2026 నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటన చేసింది. ఆ లోపు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకపోతే బీసీలు తీవ్ర నష్టం చవి చూస్తారు. విద్య, ఉద్యోగ రంగాల్లో వేలాది బీసీలు అవకాశాలను కోల్పోతారు.


### పేదరిక నిర్మూలన అత్యవసరం.. ఎలా?

### తమిళనాడు మోడల్ అమలు కావాలంటే..

తమిళనాడు 69 శాతం రిజర్వేషన్‌ను (ఎస్సీ18%, ఎస్టీ1%, బీసీ 50%) అమలు చేస్తోంది, ఇది 50% సీలింగ్‌ను అధిగమించింది. ఈ విజయం వెనుక కారణాలు.. అంబ శంకర్ కమిషన్ (1980). ఆ కమిషన్ నివేదిక ప్రకారం ఎం.జి. రామచంద్రన్ బీసీ రిజర్వేషన్‌ను 31% నుండి 50%కి పెంచారు. అగ్రకులాల నిరసనలు, సుప్రీంకోర్టు పిటిషన్ల తర్వాత, అంబశంకర్ కమిషన్ శాస్త్రీయ డేటాతో రిజర్వే షన్‌ను సమర్థించింది. ఇక జయలలిత చొరవతో ఆ రాష్ట్రంలో రిజర్వేషన్ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చారు. దీనివల్ల సుప్రీంకోర్టు సమీక్ష నుండి రక్షణ లభించింది. తెలంగాణలోనూ తమిళనాడు మాదిరిగా 42 శాతం రిజర్వేషన్ అమలు కావాలంటే కుల గణన డేటాను బహిర్గతం చేసి, అత్యంత వెనుకబడిన కులాల స్థితిగతులను శాస్త్రీయంగా నిర్ధారించాలి. అలాగే అంబ శంకర్ కమిషన్ తరహాలో రిజర్వేషన్‌ను సమర్థించే స్వతంత్ర కమిషన్ నివేదికను సిద్ధం చేయాలి. రాజకీయ వ్యూహంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమైక్యతను ప్రదర్శించి అఖిలపక్ష సమావేశం బీఆర్ఎస్, బీజేపీతో సహా అన్ని పార్టీల మద్దతును సమీకరించి, ఏకాభిప్రాయం కుదర్చాలి. అన్నీ పార్టీలు కలిసి కేంద్రంపై ఒత్తిడి ఈ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు చొరవ తీసుకోవాలి. బీసీ సమాజం అప్రమత్తంగా ఉండి, రాజ్యాంగ బద్ధమైన ఉద్యమం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని సాధించాలి.

# రైతన్న కోసం కేసీఆర్ పోరుబాట

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో ఒక బ్రేక్ పడింది.**



కేసీఆర్ అద్భుత పాలనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న క్రమంలో, దేశ రాజకీయాల్లోకి కేసీఆర్ ప్రవేశించి ప్రకంపనలు సృష్టిస్తున్న తరుణంలో%ొ% కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ ధర్మాన్ని, సిద్ధాంతాలను వదిలి చీకట్లో ఒప్పందాలు చేసుకొని కేసీఆర్‌ను గద్దెదించేందుకు కలిసి పనిచేశాయి. ప్రజలకు ఇబ్బడి ముబ్బడిగా హామీలను కురిపించి, సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేశాయి. అబద్ధాన్ని పదే పదే చెప్తే నిజమని నమ్ముతారనే సూత్రాన్ని అమలుచేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ ప్రాంతంపై నిర్దిష్టమైన, కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ ముఖ్యమంత్రి అయిన నాటినుంచి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో తిరోగమనం మొదలైంది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని జల భాండాగారంగా మార్చేందుకు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టును లేకుండా చేసే కుట్ర చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. అసలు ఆయనకు కాళేశ్వరం ప్రాజెక్టుపై కనీస అవగాహన ఉన్నదా అంటే లేదనే చెప్పాలి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు, కాళేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంప్‌హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1,531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కి.మీ. ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజీ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల నీటి వినియోగం. కానీ, కుంగిన రెండు పిల్లర్లను పట్టుకొని కుళ్లిన మెదళ్లతో ఇంత పెద్ద ప్రాజెక్టును బద్నాం చేసే కుట్ర చేస్తున్నది కాంగ్రెస్ సర్కార్. కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు ఆడినంత ఈజీగా ప్రకృతి అబద్ధాలు ఆడదు. ఇటీవల కాంగ్రెస్ మంత్రులు కొండపోచమ్మ సాగర్, మల్లన్నసాగర్ గుండా నీటిని విడుదల చేసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మరి కాళేశ్వరం కూలిపోతే ఈ నీళ్లెక్కడివి? ఎన్ని అబద్ధాలు చెప్పినా ఆ కాళేశ్వర ముక్తేశ్వరుడే కాంగ్రెస్ కళ్లు తెరిపిస్తాడు. కేసీఆర్ మీద ద్వేషంతో కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేసి పంటలను ఎండబెట్టే కుట్ర చేస్తున్నది. ముమ్మాటికీ ఈ కుట్రను కేసీఆర్ సహించరు. మేడిగడ్డలో సమస్య ఉంటే కన్నెపల్లి పంప్‌హౌజ్ దగ్గర గోదావరి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉంది. తద్వారా చెరువులు, కుంటలు రిజర్వాయర్లను నింపే అవకాశం ఉన్నది. అది చేయకపోగా ప్రాజెక్టు పాడైపోయిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతున్నది. ఈ కుట్రలను గ్రహించిన కేసీఆర్ మరో పోరాటానికి సిద్ధమయ్యారు. తెలంగాణ రైతాంగం కోసం తాను పోరాడి సాధించిన నీళ్లను భూములకు మళ్లించకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తుందని, వారి కుట్రలను ప్రజల ముందు ఎండగట్టేందుకు కేసీఆర్ సిద్ధమయ్యారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ సోయికి వచ్చి రైతాంగానికి నీళ్లు ఇవ్వాలి. లేకుంటే, రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. కాళేశ్వరంపై చర్చను కాస్త పక్కనపెట్టి, ఒకసారి బనకచర్ల విషయానికి వద్దాం. తెలంగాణ నీళ్లను చంద్రబాబుకు ధారాదత్తం చేసేందుకు సీఎం రేవంత్ సిద్ధమయ్యాడు. బనకచర్ల పేరుతో చంద్రబాబు గోదావరి జలాలను మళ్లించుకుపోయే కుట్రలు చేస్తుంటే.. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చంద్రబాబుకు భజన చేయడం విడ్డూరంగా ఉన్నది. గోదావరిలో 1000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చి ఎన్ని నీళ్లయినా ఏపీకి తీసుకుపో అంటూ చంద్రబాబుకు రేవంత్ ఆఫర్ చేయడం అతని అవగాహనారాహిత్యానికి నిదర్శనం. గతంలో కేసీఆర్ గోదావరిలో 2,918 టీఎంసీల నీళ్లు తెలంగాణకు కావాలని అడిగారు. కృష్ణాలో 763 టీఎంసీలు కావాలని కేసీఆర్, న్యాయవాదులు పోరాటం చేస్తున్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాత్రం కృష్ణాలో 573 టీఎంసీలు చాలని మాట్లాడటం చూస్తుంటే వీరికి తెలంగాణ సాగునీటి రంగంపై ఏపాటి అవగాహన ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వరద జలాలను మాత్రమే వాడుకుంటామని చంద్రబాబు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు. అసలు గోదావరిలో నికరజలాల లెక్కే తేలలేదు, మరి వరద జలాలు ఎక్కడినుంచి వచ్చాయో చంద్రబాబు, అతని శిష్యుడు రేవంత్ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఉద్యమ కాలం నుంచి తెలంగాణ నీటి కోసం రాజీలేని పోరాటం చేసింది కేసీఆర్. తెలంగాణ ప్రయోజనాలకు ఎక్కడా భంగం కలుగకుండా కేంద్ర ప్రభుత్వంతో కూడా కొట్లాడింది కేసీఆర్. కానీ, నేడు పదవీ కాంక్షనో లేక తనపై ఉన్న కేసుల భయమో.. ప్రధాని మోదీ, ఏపీ సీఎం బాబు చేతిలో సీఎం రేవంత్ పావుగా మారాడు. అందుకే, తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ తన స్వప్రయోజనాలకు భంగం కలుగకుండా చూసుకుంటున్నాడు. కానీ, వారి ఎత్తులు పారవు. కాంగ్రెస్ కుట్రలను ప్రజల్లో చర్చ పెట్టి నీళ్లు ఎత్తుకుపోవాలని చూస్తున్న బాబు ఎత్తులను కేసీఆర్ తప్పకుండా చిత్తు చేస్తారు.

## పెనుకొండపై పరిటాల రవి

# ముద్ర చెరిగిపోదు.. పరిటాల సునీత

ఆయన ఎప్పటికీ గుర్తుండేలా కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం

మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు







రాప్తాడ్ : పెనుకొండ నియోజకవర్గంపై మాజీ మంత్రి వర్యులు, టిడిపి నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర గారి ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయంచేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకున్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు..

## లండన్ లో ప్రతిభ చాటిన ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు మేఘన

క్వీన్ మేరీ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ సైన్స్ లో టాపర్ గా నిలిచిన మేఘన

ధర్మవరపు మేఘనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు







రాప్తాడ్ : రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మేనకోడలు ధర్మవరపు మేఘన లండన్ యూనివర్సిటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎమ్మెల్యే సునీత పెద్ద తమ్ముడు ధర్మవరపు బాలాజీ ప్రియసుధ దంపతుల కుమార్తె ధర్మవరపు మేఘన క్వీన్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్ లో మార్కెటింగ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేశారు. లండన్ లో అతిపెద్ద యూనివర్సిటీల్లో నాలుగో స్థానంలో ఉన్న క్వీన్ మేరీ యూనివర్సిటీలో మేఘన అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, కుటుంబ సభ్యులు మేఘనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులతోపాటు జిల్లాకు మంచి పేరు తెచ్చే విధంగా లండన్ లో ప్రతిభ కనబరిచారని సునీత అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మనం చదివే చదువు మన ప్రాంతంతో పాటు మన ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని ఆమె సూచించారు. మేఘనతోపాటు ఆమె తల్లిదండ్రులు బాలాజీ, ప్రియ సుధకు కూడా శుభాకాంక్షలు తెలిపారు..

## స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి

మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి

25, 26, 27, 28 వార్డులలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం

పింఛన్లపై ఎక్కువగా అర్జీలు.. త్వరలోనే మంజూరు అవుతాయన్న శ్రీరామ్



ధర్మవరం : స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ సచివాలయం వద్ద, 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం వద్ద, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు



పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం ఉండటం లేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్ కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తుందని శ్రీరామ్ అన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తున్న సమస్యల్లో చాలా వరకు పరిష్కరించదగినవి ఉన్నాయన్నారు. కొన్ని సమస్యలు ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం పట్ల వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత స్థానిక నాయకులు తీసుకునే విధంగా చూస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని... మొత్తం అన్ని

# అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



అనంతపురం,: అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నుంచి గురువారం అన్నదాత సుఖీభవ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,80,418 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 2,74,210 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 5,579 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 629 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. అన్ని సచివాలయాల స్థాయిలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చున్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ అశోక్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మరో హామీ నెరవేరుస్తున్నారు

ఆగస్టు 2న అన్నదాత -సుఖీభవ అమలుపై

ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన

రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుంది

ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబే

ఒక బ్రాండ్ అన్న దగ్గుపాటి



అనంతపురం : కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మరో కీలకమైన హామీని నెరవేర్చబోతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2వ తేదీ నుంచి అమలు చేస్తుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలు ఏంటో తెలుసన్నారు. ఇప్పటికే వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు చెల్లించారన్నారు. ఇప్పుడు ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా దాదాపు 46 లక్షల మంది రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు గాను మొదటి విడతగా వారి అకౌంట్లో 7 వేల రూపాయలు నిధులు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ధన్యవాదాలు తెలియజేశారు.

### సింగపూర్ పర్యటన విజయవంతం పై

### ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

బ్రాండ్ ఏపీ ప్రమోషన్‌లో భాగంగా రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతం పై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. జులై 26వ తేదీన సింగపూర్‌కు సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, నారాయణతో పాటు పలువురు ఉన్నతాధికారులు సింగపూర్ పర్యటనకు వెళ్లారు. సింగపూర్ దేశాధ్యక్షుడితో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. అలాగే పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన ప్రతినిధి బృందం వరుసగా సమావేశాలు నిర్వహించి ఏపీని ప్రమోట్ చేశారని అన్నారు. ఆ క్రమంలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు ఉదాహరణగా వివరించి పెట్టుబడిదారులను ఆకర్షించారన్నారు. ఈ పర్యటన వలన ఏపీలో ఉన్న వనరుల గురించి సింగపూర్ ప్రతినిధులకు అర్థమయ్యేలా చేసిందన్నారు. కచ్చితంగా ఇక్కడ పెట్టుబడులు పెడితే ప్రభుత్వ సహకారం ఎలా ఉంటుందన్నది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారన్నారు. ఈ పర్యటన నేపథ్యంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీకి ఒక బ్రాండ్ అని.. మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో విశేషంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# సింగపూర్ లో మంత్రి నారాయణ విస్తృత పర్యటన

అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై

అధ్యయనం చేస్తున్న మంత్రి.

సింగపూర్ లో వేస్ట్ మేనేజ్ మెంట్ ను పరిశీలించిన మంత్రి

అర్బన్ రీ డెవలప్ మెంట్ అథారిటీ,రోడ్ డెవలప్ మెంట్

అథారిటీ అధికారులతో విడివిడిగా సమావేశాలు

సింగపూర్ లో మొట్ట మొదటి భారీ చికెన్ ప్రాసెసింగ్

యూనిట్ సందర్శించిన మంత్రి

ఐకానిక్ వర్టికల్ గార్డెన్ నిర్మాణాలను పరిశీలించిన

మంత్రి,సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు



సింగపూర్ :రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సింగపూర్ పర్యటన కొనసాగుతుంది.అమరావతి నిర్మాణానికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి నారాయణ అధ్యయనం చేస్తున్నారు..సింగపూర్ తరహా స్మార్ట్ సిటీగా అమరావతి నిర్మించాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది...దీనికోసం సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న పలు విధానాలను అమరావతి కోసం ఉపయోగించుకునే ఆలోచనలో ఉంది...అమరావతి నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తున్న మంత్రి నారాయణ....రాజధానిని ప్రపంచంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దేలా సింగపూర్ లోని బెస్ట్ ప్రాక్టీసెస్ ను అధ్యయనం చేస్తున్నారు.గురువారం సింగపూర్ లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు మంత్రి నారాయణ..సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుతో కలిసి పలు అంశాలపై అధ్యయనం చేసారు.గురువారం ఉదయం సింగపూర్ లో వేస్ట్ మేనేజ్ మెంట్ పై అధ్యయనం చేసారు...సింగపూర్ లో ఘన వ్యర్ధాల నిర్వహణ కోసం అక్కడి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అధికారులు మంత్రి నారాయణకు వివరించారు..,చెత్త తరలింపునకు వినియోగిస్తున్న వాహనాలను మంత్రి పరిశీలించారు...ఆధునిక టెక్నాలజీతో చెత్తను సేకరించి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్న విధానాన్ని మంత్రి నారాయణ పరిశీలించారు.ఆ తర్వాత సింగపూర్ ల్యాండ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ, ప్రతినిధులతో సమావేశమయ్యారు సమావేశమైన మంత్రి నారాయణ...సింగపూర్ లో ఉపరితల రవాణా సౌకర్యాలు,మౌళిక వసతుల కల్పన,రోడ్ల నిర్మాణం వంటివి ఈ అథారిటీ పర్యవేక్షణలో ఉంటాయి...ప్రజా రవాణా వ్యవస్థ,వాకింగ్ ట్రాక్ లు,సైక్లింగ్ ట్రాక్ ల నిర్మాణం కూడా ఈ అథారిటీ పరిధిలోనే ఉంటాయి..ప్రస్తుతం సింగపూర్ లో ఉన్న రవాణా వ్యవస్థ గురించి అక్కడి అధికారులు మంత్రి నారాయణకు వివరించారు...అమరావతిలో కూడా సింగపూర్ తరహాలో రోడ్ల నిర్మాణం,వాకింగ్,సైక్లింగ్ ట్రాక్ లు నిర్మించనుంది ప్రభుత్వం...ఆయా నిర్మాణాలకు సంబంధించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి..మధ్యాహ్నం సింగపూర్ అర్బన్ రీ డెవలప్ మెంట్ అథారిటీ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు..సింగపూర్ అభివృద్ధికి సంబంధించి ఎప్పటికప్పుడు ఈ అథారిటీ కీలక నిర్ణయాలు తీసుకుంటుంది...సింగపూర్ లో భవన ప్రభుత్వ భవన నిర్మాణాలు డిజైన్లు రూపొందించడం,భూములపై పర్యవేక్షణ ఈ అథారిటీకి ఉంటుంది...రాబోయే 15 ఏళ్లకు సింగపూర్ అభివృద్ధికి ఈ అథారిటీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేసింది..మధ్యాహ్నం సింగపూర్ లో జే టి సి పౌల్ట్రీ ప్రాసెసింగ్ హబ్ ను మంత్రి నారాయణ సందర్శించారు... జే టి సి పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్ సింగపూర్ లోని మొట్ట మొదటి వన్ స్టాప్ పౌల్ట్రీ ప్రాసెసింగ్ యూనిట్.ఇక్కడ లైవ్ చికెన్ తో పాటు చికెన్ ప్రాసెసింగ్,ప్యాకింగ్,డెలివరీ చేస్తున్న విధానాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.చికెన్ వ్యర్థాలతో కూడా ఇతర ఉత్పత్తులను తయారు చేస్తున్న యూనిట్ ను మంత్రి పరిశీలించారు...రాష్ట్రంలో చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసే యూనిట్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం..ఇక గురువారం సాయంత్రం మంత్రి నారాయణ సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను సందర్శించారు...సింగపూర్ లో ఉన్న అతిపెద్ద వర్టికల్ గార్డెన్ ఇది...ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక రకాల మొక్కలతో ఈ గార్డెన్ ఉంటుంది.క్లౌడ్ ఫారెస్ట్,ఫ్లవర్ డోమ్ లతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా సింగపూర్ కే తలమానికంగా ఈ గార్డెన్స్ బై ది బే ఉంటుంది..అమరావతిలో బ్యూటిఫికేషన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు సీఎం చంద్రబాబు...అమరావతి బ్యూటిఫికేషన్ లో సింగపూర్ వర్టికల్ గార్డెన్ ను కూడా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి నారాయణ నిర్ణయించారు.శుక్రవారం కూడా సింగపూర్ లోనే పర్యటించనున్నారు మంత్రి...రాత్రికి సింగపూర్ నుంచి మలేషియా వెళ్లనున్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు "అనంత కృతజ్ఞత" ఆత్మీయ సత్కారం...



అనంతపురం : ప్రభుత్వ సర్వీస్ కాలంలో దశాబ్దాల కాలంగా విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేసిన వివిధప్రభుత్వ ఉద్యోగులకుఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగాపదవివిరమణ చేసినఉద్యోగులకుతొలుత ఇన్చార్జి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూపదవి విరమణ చేసిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ప్రభుత్వవిధులు నిర్వర్తించి ఈ రోజు పదవి విరమణ పొందిన 15 మంది ఉద్యోగస్తుల సేవలను గుర్తించి ఒక మంచి వాతావరణం లో జిల్లాప్రభుత్వ యంత్రాంగం తరఫున ఆత్మీయ సత్కారంకార్యక్రమంనిర్వహించడంఎంతో హర్షణీయం అని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి గా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ తర్వాత ఉన్న శేష జీవితాన్ని తమకుటుంబ సభ్యుల మధ్యన సుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అలాగే పదవి విరమణ అనంతరం సమాజసేవకుదోహదపడాలనిఆకాంక్షించారు. ప్రస్తుత ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఎంతో అంకితభావంతోఆయాప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ యంత్రాంగం చేపట్టినకార్యక్రమాల్లో తమవంతుగావిధులతో భాగస్వాములై శ్రమించి ఆ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయుటకు కృషి చేసి నందుకు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. డి ఆర్ ఓ మరియు అసిస్టెంట్ కలెక్టర్ కూడా రిటైర్డ్ ఉద్యోగుల సేవల గురించి మాట్లాడారు. భవిష్యత్ కాలంలో ఆయురారోగ్యాలతో తమ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఆ తర్వాత పలువురు పదవి విరమణ చేసిన ఉద్యోగులు మాట్లాడుతూ తమ వృత్తి ధర్మంలో చేసిన సేవలను గుర్తించి ఈరోజు గౌరవ ప్రదంగా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొనడంఎంతోసంతృప్తినిచ్చిఆనందంగా ఉందని తమ భావాలనువ్యక్తంచేసిజిల్లా యంత్రాంగంనకుధన్యవాదాలు తెలిపారు. అనంతరం పదవి విరమణ చేసినఉద్యోగులనుఅభినందిస్తూ వారికి శాలువాలు కప్పి మెమెంటోజ్ఞాపికతో పాటు మొక్కను అందజేసి వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే పదవి విరమణ చేసిన ఆయా కుటుంబాలతో ఫోటో సెషన్స్ కార్యక్రమం జరిగింది. చివరిగా జిల్లాను హరిత అనంత గా తీర్చి దిద్దేందుకు తమవంతుగా కృషిమని కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, కలెక్టరేట్ ఏ.ఓ. అలెగ్జాండర్ వివిధ శాఖల అధికారులు పదవి విరమణ చేస్తున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు వారి శ్రేయోభిలాషులు,మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL
శుక్రవారం- 01 -ఆగస్టు - 2025

# బిజెపి జిల్లా స్థాయి సమావేశాలు అంగరంగ వైభవంగా...!!

**శోభాయాత్రలో పార్టీ క్రమశిక్షణ, ఐక్యతకు ప్రదర్శన.**

**పివిఎన్ మాధవ్ జీవిత ప్రయాణం కార్యకర్తల ఆధారిత నాయకత్వానికి ప్రతీక.**

**మోదీ రికార్డు స్థాయి పదవీకాలం**

**ప్రజల నమ్మకానికి నిదర్శనం.**


**ధర్మవరం మహిళా కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు.**

**మంత్రి సత్య కుమార్ యాదవ్.**




పుట్టపర్తి రూరల్ : భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన శోభాయాత్ర మరియు విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అద్భుతమైన ప్రజాభాగస్వామ్యం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, మరియు వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళా బృందాలు పాల్గొన్నారు. శోభాయాత్ర భక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పుట్టపర్తిలో సైమా హొటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజాలానికి, సామూహిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరేగింపును పి.వి.ఎన్. మాధవ్, మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్యకర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైంది. విస్తృత స్థాయి సమావేశం %-% నాయకత్వానికి కార్యకర్తల మద్దతు శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ....., పోకాల వంశీ నందెగ్ర మాధవ్, ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు అంటే అది ఆయనకున్న నిబద్ధత, అహంభావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణం ఫలితమే. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తమ రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారు. ఇవాళ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నిజమైన క్షేత్రస్థాయి నేతకు నిదర్శనం. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యకర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహరణ. పార్టీలో పదవులు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుసలోకి రావచ్చని ఆయన నిరూపించారు. ఇలాంటి నాయకుడి పట్ల కార్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించింది అని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరం నుండి తెల్లవారుజామున నుండే కార్యక్రమానికి తరలివచ్చిన మహిళా కార్యకర్తల క్రమశిక్షణకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమంత్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ: మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటింది. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ ని అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవనున్నారు. ఇది ప్రతి దేశ భక్తుడికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసే దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి గారు, శ్రీ తలుపుల గంగాధర్, %ా.ు%.అంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు .అమర దేవేంద్ర,.హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయాన్నే గోరు వెచ్చటి నీరు తాగితే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?











ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. జీర్ణక్రియ సాఫీగా సాగడం,రక్త ప్రసరణను మెరుగు పరచడం ఇలా అనేక లాభాలు ఉన్నాయంట. కాగా అవి ఏవో ఇప్పుడు చూద్దాం.

మార్నింగ్ లేవగానే ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటితో మీరు మీ రోజును ప్రారంభించడం వలన ఇది శరీరంలోని వ్యర్థాలను తొలిగిస్తుందంట. తలనొప్పి, గొంతు సమస్యలు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉశమనం కలిగేలా చేస్తుంది. అలాగే బరువు తగ్గడానికి కూడా ఉపయోగపడుతుంది. అందుకే ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటిని తాగాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

ఉదయం లేచిన వెంటనే ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన అది మొత్తం ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందంట. ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడమే కాకుండా మలబద్ధకం, గ్యాస్, ఎసిడిటీ, ఉబ్బరం వంటి సమస్యల నుంచి బయటపడేలా చేస్తుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ సక్రమంగా సాగేలా చేస్తుంది. అందుకే జీర్ణసంబంధ సమస్యలు ఉన్న వారు తప్పకుండా ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగాలంట.

ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీటితో మీ రోజును ప్రారంభించడం వలన ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుందంట. అంతే కాకుండా శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. బాడీ టెంపరేచర్‌ను తగ్గిస్తుంది. రాత్రి సమయంలో జీర్ణక్రియ వలన కోల్పోయిన ద్రవాలను నింపడంలో ఇది ఉపయోగపడుతుంది. దీని వలన డీ హైడ్రేషన్ సమస్య రాదు.

చర్మ ఆరోగ్యానికి గోరు వెచ్చటి నీరు చాలా మంచిది. వీటిని ప్రతి రోజూ తాగడం వలన ఇది చర్మాన్ని నిగారింపుగా తయారు చేస్తుంది.మొటిమలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. అలాగే వేడి నీరు శరీరం నుంచి మలినాలను తొలిగించి, చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. అదే విధంగా చర్మ సమస్యలు రాకుండా కాపాడుతుందంట.

మనస్సుకు ప్రశాంతత : ప్రతి రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చటి నీరు తాగడం వలన ఇది మనసుకు హాయిని, ప్రశాంతతను ఇస్తుందంట.గోరు వెచ్చటి నీరు తాగడం వలన జీర్ణక్రియ సాఫీగా సాగడం, రక్త ప్రసరణ మెరుగుపడటం వలన ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవు, దీంతో ఇది మనసుకు కాస్త ప్రశాంతతను ఇస్తుంది. అలాగే రోజు గోరు వెచ్చటి నీరు తాగడం వలన చాలా ఉత్సాహంగా ఉంటారంట.

### మొహమాటంతో ఎవరేపని చెప్పినా 'నో' చెప్పలేకపోవతున్నారా?

# జాగ్రత్త.. మీకు పీకల్లోతు కష్టాలు తప్పవంతే..

ఎవరైనా ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా మొహమాటంతో 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా.. కొంత మందికి కాస్త మొహమాటం ఎక్కువగా ఉంటుంది. దీంతో ఎవరైనా సహాయం అడిగినప్పుడు, లేదంటే ఏదైనా చేయమని అడిగినప్పుడు మనలో చాలా మందికి ఇష్టంలేకపోయినా 'నో' చెప్పలేక ఇరుక్కుపోతుంటారు. ఇలా అన్నింటికీ 'ఎస్' చెప్పుకుంటూ పోతే పీకల్లోతు కష్టాల్లో దూరిపోవడం ఖాయం. ఇతరులు మన గురించి ఏమనుకుంటారో అని చాలా సందర్భాల్లో భయపడుతుంటాం. మనం ప్రతిదానికీ ఇలా భయపడిపోయి అన్ని పనులను నెత్తిన వేసుకోవడం వల్ల ఇతరులు దుర్వినియోగం చేసుకునే అవకాశం ఉంది.

అందుకే ప్రతిదానికీ 'ఎస్'అని చెప్పే ఈ అలవాటుకు వెంటనే గుడ్ బై చెప్పాలి. ఒక వేళ ఇలా చెప్పలేకపోతే లేనిపోని సమస్యలను మనకు మనమే కొని తెచ్చుకుంటున్నట్లు అవుతుంది. కాబట్టి వర్క్ ప్రదేశాల్లో అయినా, మన వ్యక్తిగత జీవితాల్లో అయినా 'వద్దు' అని చెప్పాల్సిన సందర్భాల్లో ఖచ్చితంగా చెప్పేయాలి. ముఖ్యంగా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా 'నో' చెప్పాలి. 'నో' అని చెప్పే అలవాటును పెంపొందించుకోవడం ఎందుకు ఇంత ముఖ్యమో ఇక్కడ తెలుసుకుందాం..




**నో చెప్పడం ఎంత ముఖ్యమో మీకు తెలుసా?**

నో చెప్పే అలవాటును పెంపొందించుకోవడం వల్ల మీ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరగడమే కాకుండా, ఇతరులు మిమ్మల్ని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది. అందుకే "నో" చెప్పడం చాలా ముఖ్యం.

**మీ విలువను పెంచుతుంది**

ప్రతిదానికీ 'ఎస్' అని చెప్పడం మంచి అలవాటు కాదు. మీ సౌలభ్యం ప్రకారం కొన్ని సందర్భాల్లో నో చెప్పడం కూడా నేర్చుకోవాలి. ఇది మీ విలువను, ఆత్మగౌరవాన్ని పెంచుతుంది.

**ఒత్తిడిని నివారించవచ్చు**

మీరు బిజీగా ఉన్నప్పుడు.. ఎవరైనా వచ్చి నా కోసం ఈ పని చేయగలరా? అని అడిగితే మీరు 'ఎస్' అని చెబితే మీ పని ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి అధికంగా వర్క్ ఉన్నప్పుడు.. ఎవరు అడిగినా సరే 'నో' అని చెప్పండి. ఇది మీ మానసిక ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది.

**ఆత్మవిశ్వాసం**

ప్రతిదానికీ ఎస్ లేదా నో అని చెప్పడం కూడా కాదు. కొన్ని సందర్భాల్లో కాదు అని చెప్పడం నేర్చుకోవాలి. ఇలా మీరు మీ స్వంత నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఇది మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.

**ఆరోగ్యకరమైన సరిహద్దులు**

స్పష్టంగా నో చెప్పడం వల్ల ఇతరులు వారి హద్దులను మీరరు. మీ సరిహద్దులను గౌరవిస్తారు. ఇది మీ కోసం జీవించే అవకాశాన్ని ఇస్తుంది. ముఖ్యంగా, ఇతరులు మిమ్మల్ని వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోకుండా నిరోధిస్తుంది.

# కొత్తిమీరతో 12 అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు..ఈ వ్యాధులకు దివ్యౌషధం..!




కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది.

యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర ఆకు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీలు, వారి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యానికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

### కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..!

# ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల డయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి.

### జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు

# పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..



పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది. శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే, పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మంచిది. దీని వల్ల శరీరం చల్లబడి, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల శారీరక బలం పెరుగుతుంది. మూత్రనాళ ఇన్ఫెక్షన్లతో బాధపడేవారికి పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని తీసుకోవడం మంచి ఔషధంగా పనిచేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి త్వరగా బయటపడవచ్చు. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

### ఇలా తెల్ల శనగలు తింటే.. బరువు,

# షుగర్.. రెండూ తగ్గుతాయట..!

సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి. మధుమేహం.. ప్రస్తుతం షుగర్ వ్యాధి కామన్‌గా మారిపోయింది. సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా నేటి రోజుల్లో చాలా మంది ఈ షుగర్ బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయిందంటే.. దానిని పూర్తిగా నిర్మూలించలేం.. కానీ, సరైన ఆహారం, జీవశైలి మార్పులతో షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. మధుమేహంతో బాధపడే వారు తప్పకుండా ఎంతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. లేకపోతే ఇతర దీర్ఘకాలిక వ్యాధుల వ్యాధుల బారిన పడే ఛాన్స్ కూడా ఉంది. ముఖ్యంగా కొంతమంది అయితే మధుమేహంతో బాధపడేవారు ఎన్నో రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు అయినప్పటికీ రక్తంలోని చక్కర పరిమాణాలు పెరుగుతూ తగ్గుతూ ఉంటాయి.

# ప్రతి ఒక్కరు సొంతింటి కలను నెరవేర్చుకోవాలి

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**రాజన్న సేవలను గుర్తు చేసుకున్న స్థానిక వైకాపా నాయకులు**



హొళగుంద : హొళగుంద మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన వైకాపా సర్పంచ్ విరుపాక్షి రెడ్డి తమ గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశానికి హాజరైన వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి, అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి ఒక కళ అని, జీవితంలో ప్రతి ఒక్కరూ సొంతింటి కలను నెరవేర్చుకొని, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు, సొంతింటి కల పేదలకు భారం అవుతుందని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇచ్చారని, రాజన్న రాజ్యంలో ఇల్లు లేని వారికి ఇళ్లను నిర్మించి మన రాష్ట్రంలో కొన్ని లక్షల ఇండ్లను పేదలకు అందించిన ఘనత ఒక్క రాజశేఖర్ రెడ్డి గారికి మాత్రమే దక్కుతుందని గుర్తు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హాలిగేర కేశం వెంకట రెడ్డి, సర్పంచ్ వెంకట రెడ్డి, సర్పంచ్ వెంకట రామ్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి,ఎంపీపీ ఈషా, యం.పి.టి.సి. లక్ష్మీ కాంత్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి,ఐనకల్లు రామిరెడ్డి, కొత్తూరు మల్లికార్జున రెడ్డి, కరువ రంగస్వామి, యటకల్లు శ్రీనివాస రెడ్డి, రవి కుమార్ రెడ్డి, ,మోదీని బాషా, ప్రవీణ్ కుమార్ రెడ్డి, నాగ భూషణ్ రెడ్డి,మల్లి, శేషాప్ప, శ్రీనివాస్ రెడ్డి,తిరుమల రెడ్డి,మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ బుల్లితెర



సమాజం మారుతున్న కొద్దీ విలువలు మారడం కాదు, మారుతున్న సమాజానికి అనుగుణంగా విలువలు శాశ్వతంగా ఉండేలా చూడాలి టీవీ ఛానళ్లు. ముఖ్యంగా మానవ ఔన్నత్యం కోసం ఆయా రంగాల్లోని నిష్ణాతులైన వారితో చర్చలు జరిపిస్తూ పరిపూర్ణ మానవ సమాజం కోసం పురాణ వ్మాయం నుంచి కానీ, ఆధునిక సాహిత్యం నుంచి కానీ సందేశాలను తీసుకొని వాటిని ప్రదర్శించాలి. అలా అని మన జీవితాలను శాసించే ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు కాలంతో ఎలాగూ మారుతాయి! అదే సమయంలో ఈ సమాజం మనగడకు, వికాసానికి మీడియా మాధ్యమాలు శాశ్వత విలువలను ఎప్పుడూ ఏదో ఒక రూపంలో అందిస్తూనే ఉండాలి. ధారావాహికల్లో (సీరియళ్లు).. హింస, పరపీడనం, డాబు- దర్పాల ప్రదర్శన, ఒకరి మీద మరొకరు కుట్రలు, కుయుక్తులు చేసుకోవడం, పన్నాగాలు పన్నడం, హత్యా ప్రయత్నాలు, చిన్న పిల్లల వయసుకు మించి డైలాగులు చెప్పించడం తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. దీనివల్ల 'ఇలాగే ఉండాలేమో?' అని ప్రేక్షకులు అనుకరించే ప్రయత్నం చేస్తారు. ముందుముందు కూడా ఇదే పోకడలకు పోతే సమాజం విచ్ఛిన్నమవుతుంది. ఇంతకాలం పురాణాలతోనో, నాటకాల ద్వారానో, పాటల ద్వారానో, శతకాల ద్వారానో నీతినియమాలు, ధర్మ లక్షణాలు చెప్పించి, వాటిని శ్రోతలు, పాఠకుల మనసుల్లోకి ఎక్కించేవారు. అలా స్థిరంగా ఆచరించడం వల్లనే వ్యవస్థ పరంగాను, సంస్కృతి పరంగాను, వారసత్వ పరంగానూ వేల సంవత్సరాల నుంచి భారతదేశం కుటుంబ విలువలను నిలుపుకొంటూ వస్తున్నది. రానురాను నాటకాల ప్రదర్శనలు తగ్గిపోయాయి. ప్రేక్షకుల ఆదరణ లేకపోవడం, ప్రదర్శనల ద్వారా వారికి తగినంత ఆదాయం రాకపోవడం అందుకు ప్రధాన కారణాలు. శాస్త్రసాంకేతిక రంగాలు దూసుకురావడం, వేగం పెరగడం, ప్రజలు కూడా ఉరుకుల పరుగుల జీవితానికి అలవాటు పడటం మొదలైన కర్ణుడి చావుకు అనేక కారణాల వలెనేసంహితం=సాహిత్యం కాస్తా 'కు' హితం అవుతున్నది. ఈ నేపథ్యంలోనే సీరియళ్లు దూసుకువచ్చాయి. అయితే, వాటి పోకడ మరీ దారుణంగా తయారైంది. సీరియళ్లలో ఆడవాళ్ల దుర్మార్గాలు, దాష్టీకాల వల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ప్రస్తు త కుటుంబాలపై వాటి ప్రభావం ఎంతో ఉన్నది.

'ఇవన్నీ తెలిసి మీరెందుకు సీరియల్ చూస్తున్నారు?' అని ఎవరైనా నన్ను ప్రశ్నించవచ్చు. అందులోని మంచి చెడులను చెప్పడానికి నేనూ సీరియళ్లు చూస్తాను. ఆదిశంకరుల వంటివారు కూడా ఉభయభారతితో వాదనలో శృంగారపరమైన చర్చ వచ్చినప్పుడు కాస్త గడువు కోరి రాజు శరీరంలో పరకాయ ప్రవేశం చేశారు. ఏదైనా విషయం గురించి మంచి, చెడు చెప్పాలంటే మనకు తొలుత తెలిసి ఉండాలి కదా! మహిళలకు క్రూర మనస్తత్వం ఉన్నట్టు సీరియళ్లలో చూపించడం వల్ల మహిళలకే నష్టం. ఒక సీరియల్‌లో చిన్న కోడలు గయ్యాళి వలె, మరొక సీరియల్‌లో పెద్ద కోడలు బ్రహ్మరాక్షసి వలె, మరోచోట చదువుకున్న కోడలు దుష్టురాలి వలె, ఇంకో సీరియల్‌లో చదువుకున్న అత్తగారు క్రూరురాలి వలె, ఇలా అన్ని సీరియళ్లలో మహిళా ప్రతినాయికల (విలన్) పాత్రలను సృష్టిస్తున్నారు. ఇక వారి చర్యలెలా ఉంటాయం టే.. ఇదివరకే వివాహమైన వ్యక్తికి మరో వివాహం చేయాలని ప్రయత్నించడం, సదరు వ్యక్తి ధర్మచారిణిని తరిమేయాలని పన్నాగాలు పన్నడం.. లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఏకపత్నీవ్రతుడిగా కీర్తిపొందిన రాముడు కుటుంబాలకు ఇచ్చిన విలువల భరిణ రామాయణం. దాన్ని తునా తునకలు చేయడమే సీరియళ్ల పన్నాగమా? లేక పంతమా? పురుషుల పాత్రలు మాత్రం సందేశాత్మకంగానే ఉంటాయి. పురుషుల పాత్రలను నోట్లో నాలుక లేని వారుగానో, లేక మరీ మంచితనాన్ని ప్రదర్శించేవారుగానో చిత్రీకరిస్తారు. కానీ, సీరియళ్లలో ఆడవారి మాటలెలా ఉంటాయంటే.. 'అది ఎట్లా చేస్తున్నదో చూడు', 'దాన్ని జుట్టు పట్టు లాగి కొట్టాలి' అనే డైలాగ్‌లు కనిపిస్తుంటాయి. విష ప్రయోగాలు చేయడం, లేదా కాలో, చెయ్యో విరగ్గొట్టి మంచంలో పడేసి, కాపురం చేయకుండా చూడాలని, నూనె డబ్బాలను మెట్ల మీద కుమ్మరించడం, లేదా ఫెన్సింగ్‌కు కరెంటు షాక్ వచ్చేలా అమర్చడం%ౌ% లాంటి సీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవే కాకుండా చేతబడులు, క్షుద్రపూజలు చేయించడం, మంత్రాలు-తంత్రాలు, మాయలు, మన్ను-మశానం అన్ని ప్రయత్నిస్తుంటారు. ఇలా మూఢనమ్మకాలను పెంచి వందల ఏండ్లు వెనుకకు ప్రేక్షకులను తీసుకుపోవడం మంచిదేనా? అసలవన్నీ చూపించవచ్చా? నాటక లక్షణాలు వారికి తెలియవా? దేన్ని చూపించాలనేది చానళ్లు పాటిస్తున్నాయా? నియమ నిబంధనల గురించి చానళ్లకు తెలియదా? దర్శక-నిర్మాతలకు తెలియదా?

హిందూ వ్యవస్థకు ఉన్న పవిత్రతను పోగొట్టి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసే సీరియళ్లను చూసినవారు ఏం కావాలి? ఎందుకంటే ఫ్యామిలీ టైమ్ అని కలిసి ఫ్యామిలీ రూంలో కూర్చొని టీవీ ఆన్ చేస్తే వచ్చే సీరియళ్లు ఇవే కదా? మరి అవి భార్యల సంతృప్తి కోసం కూర్చొని చూస్తారు. ఎలాంటి సంతృప్తి అంటే? పిల్లలు ఉద్యోగరీత్యా దూరప్రాంతాల్లో ఉంటే దంపతులు రోజూ బయటకు పోలేరు. కనుక టీవీల్లోనే సమయం గడుపుతారు. అలా ఉపయోగపడుతున్నాయి సీరియళ్లు. అలాంటప్పుడు సీరియల్ అవసరమే కదా? అని అంటారేమో? సీరియళ్లు ఆపేయాలని కాదు నేను చెప్పేది. అందులో నేరాలు- ఘోరాలు తగ్గించుకుంటే కాస్త మంచిదేమో? అని నా అభిప్రాయం. ఒకతను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు. ఆ విషయం తల్లికి నచ్చదు. తన కొడుక్కి ఎలాగైనా రెండో పెళ్లి చేయాలని, ఆ ఇంట్లో కారణం లేకుండానే ఉండే తమ్ముడి కూతురిని తన కొడుకుకు కట్టబెట్టాలని, అందుకు కోడలిపై ఏదో ఒక నేరం మోపి ఇంట్లోంచి వెళ్లగొట్టాలని, తెగ ప్లాన్లు వేస్తూ ఉంటుంది ఓ అత్త. నిజ జీవితంలో ఎంత కోపమున్నా కూడా ఇలా తన కుటుంబసభ్యులను చావగొట్టాలని చూస్తా రా? లేదా అంగవైకల్యం వచ్చేలా చేయాలనుకుంటారా? ఇలాంటి వాటిని లీనమై చూస్తున్నారు కొంతమంది ప్రేక్షకులు. ఇంకా రేపు ఏం జరుగుతుంది? ఆ పిల్ల చస్తుందా? లేక దాని కాలు విరుగుతుందా? అని ఆడవాళ్లను తిట్టుకుంటూ కొంతమంది మగవారూ చూస్తారు. ఉత్కంఠ రేపి వదిలేస్తారు. సీరియళ్లు వినోదాత్మకంగా ఉండి మనసుకు హాయి కలిగించి సేదతీర్చేలా ఉండాలి. సమాజాన్ని కదిలించేలా చైతన్యవంతమైన కథలతో సందేశాత్మకంగా ఉండాలి. ముఖ్యంగా, ఆడ విలన్లను తగ్గిస్తే మంచిదని నా అభిప్రాయం. ఒకవేళ దుష్ట స్త్రీల గురించి చెప్పాలనుకొంటే మన ఇతిహాసాల్లో, పురాణాల్లో దుష్ట పాత్రలు లేవా? వాటి వలె చిత్రీకరించి, ఏది చెప్పినా బుజ్జగించినట్టు చెప్పాలి. ఎందుకంటే ఈ సమాజంలో ఇది వరకే చాలామంది భార్యా బాధితులున్నారు. వారు మరో రకంగా హింసింపబడుతున్నారు. పెళ్లికాని 40 సంవత్సరాల బ్రహ్మచారులు, పెళ్లికాని ప్రసాదులున్నారంటే సర్దుకుపోయే మనస్తత్వం ఉన్న ఆడపిల్లలు కరువయ్యారనే కదా అర్థం! చాలామంది మహిళలు సీరియళ్లకు వ్యసనపరులైపోతున్నారు. వారు ఒక్క రోజు కూడా చూడకుండా ఉండరు. పూర్వకాలంలో విలువలు పట్టు తప్పిపోతున్న ప్రతీసారి ఎవరో ఒక మహాత్ముడు ఆధ్యాత్మిక గురువై తమ బోధనలతో మళ్లీ ఆ విలువలను నిలబెట్టే ప్రయత్నం చేసేవారు. అలా పూర్వం అనసూయ, అరుంధతి లాంటి మునిపత్నులు ఆడవారికి మంచి-చెడుల తారతమ్యం చెప్పి జ్ఞానులను చేసేవారు. వాటిని సీత, ద్రౌపది వంటివారు విని ఆచరించి చూపా రు. అలా ఈ మహిళామణుల స్థానంలో టీవీ చానళ్లు ఆకట్టుకునే సీరియళ్లతో మైత్రీ పూర్వక కథనాలను ప్రదర్శించి, ఆ విలువలను నిలబెట్టాలి. అలా సామాజిక జీవితంలో శాశ్వత విలువలకున్న ప్రాధాన్యాన్ని చెప్పాలనుకుంటే ఎవరినీ కించపరచకుండానే చెప్పవచ్చు. ఉదాహరణకు మందర లాంటి ఆయా పాత్రలకు సముచిత స్థానాన్ని ప్రాముఖ్యాన్ని లోగడ కూడా ఇచ్చేవాళ్లు. ఇప్పుడు కూడా అలా ఇస్తూ సీరియల్ తీయవచ్చు. అప్పుడే నిర్మాతలను అభ్యుదయ నిశ్శ్రేయస్సులని అనవచ్చు.

జీవితంలో రోజు ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం కనుక్కొనేందుకు మంచి మాటలు లేదా మంచి నడవడికతోనే ఎలా చెప్పాలని ఆలోచించాలి. ఎందుకంటే మానవుల పరస్పర బంధాలతో కలిసి చేసే పనులు, నేర్పరితనంతో చేసే పనులకు వీటి వల్ల గండిపడి శాంతిని కోల్పోతారు. మానవ ఐక్యత లోపించి, ఎన్నో కష్టాలకు దారితీస్తుంటాయి. ఇలాంటి వ్యాకులత కలిగించే సీరియళ్ల స్థానంలో పనులు చేసి అలసిపోయిన వారికి ప్రశాంతతను కలిగించే కథనాలను ప్రసారం చేయాలి. ఏ కావ్యం రాసినా, ఏ నవల రాసినా, సాహిత్య ప్రక్రియలో ఏది రాసినా మానవ కల్యాణమే లక్ష్యంగా సాగాలి. అంతే తప్ప ద్వేషాలు- పగ-ప్రతీకారాలతో సీరియళ్లు తీస్తే, రోజూ వాటిని పదే పదే చూపెడితే ఆ ప్రభావం కొద్ది కొద్దిగా మనిషిని మృదు స్వభావం కోల్పోయేలా చేస్తుంది. మొరటుగా మారుస్తుంది. నిజ జీవితంలోనూ సాటివారిని హింసించవచ్చని అనిపించవచ్చు. అప్పుడు ఆ సీరియల్ దుష్ప్రభావం చూపిందనే అనుకోవాల్సి ఉంటుంది. అందరూ అలాంటి అత్తాకోడళ్లే ఉన్నారనుకోవద్దు. అయినా సరదాగా చూసేవారూ ఉన్నారు. కాకపోతే దానికన్నా ప్రమా దం ఏమంటే సీరియళ్లు చూడటం అంటువ్యాధిగా మారడం. ఆ వేళకు బంధువు వచ్చినా పగవాడిగా అనిపిస్తాడు. లేదా తన పిల్లలో, భర్తనో క్రికెట్ చూడాలని రిమోట్ ఇవ్వమంటే వారి మీద వీరికి వచ్చే కోపం అంతా ఇంతా కాదు. ఇలాంటి వారి సంఖ్య ఎక్కువవుతున్నది. టీవీ చానళ్లు ఏదో కాలక్షేపం కోసం హింసా ప్రవృత్తి ఉన్న సీరియళ్లను తీస్తున్నాయిలే అని ఎవరికివారే ఉదాసీనంగా ఊరుకుంటే ఎలా? అటువంటి ఫార్ములాతో ఓ సీరియల్ విజయవంతమైందని అనుకోండి! మరో నిర్మాత అలాగే కుట్రలు నిండిన సీరియల్ తీసి దానికి రేటింగ్ పెరిగితే, మళ్లీ నేర ప్రవృత్తి ఉన్న మహిళలను కథా నాయికలుగా చేసి మరో సీరియల్ తీస్తారు. అలా కాకుండా మంచి కథనాలతో ప్రబోధాత్మకంగా, వినోదాత్మకంగా, టీవీ ముందు కొంత సమయం

# కోల్‌కతాలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గైడ్?లైన్స్.. వీటితో టూర్ సాఫీగా..











పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా చరిత్ర, కళ, సంస్కృతి అద్భుతమైన కలయిక. ఈ నగరం దాని మార్కెట్లు, వలసరాజ్యాల వాస్తుశిల్పం, విలాసవంతమైన పండుగలు, స్థిరమైన పర్యాటక రంగానికి ప్రసిద్ధి చెందింది. ఈ నగరంలో ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ చేయవచ్చు. యాత్రను ప్లాన్ చేయడంలో సహాయపడటానికి కొన్ని గైడ్ లైన్స్ మీ కోసం.. పర్యావరణ అనుకూల హొటళ్లను ఎంచుకోండి: ఎకో-ఫ్రెండ్లీ వెకేషన్ గడపడానికి సులభమైన అడుగు ఏమిటంటే, మీకు స్థిరమైన బస ఉండేలా చూసుకోవడం. శక్తి వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను తగ్గించడం, నీటిని సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకున్న పర్యావరణ అనుకూల గెస్ట్‌హౌస్‌లు, హొటళ్ళు కోల్‌కతాలో పుష్కలంగా ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ, రీసైక్లింగ్ ప్రోగ్రామ్‌లతో ఉన్న వసతి కోసం చూడండి. కొన్ని హొటళ్ళు సేంద్రీయ భోజనాన్ని కూడా అందిస్తాయి. వాటి అలంకరణ, కార్యకలాపాల కోసం స్థానిక సంస్కృతిని ఉపయోగిస్తాయి. అటువంటి ప్రదేశాలలో బస చేయడం కార్బన్ పాదముద్రను తగ్గించడమే కాకుండా, స్థిరత్వంపై దృష్టి సారించే వ్యాపారాలకు కూడా సహాయపడుతుంది.

పర్యావరణ అనుకూల ప్రజా రవాణా ఎంపికలను పరిగణించండి: కోల్‌కతా పసుపు టాక్సీలు, ట్రామ్‌లు, బస్సులు, కోల్‌కతా మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలతో చాలా అభివృద్ధి చెందింది. మీరు నగరం గుండా ప్రయాణిస్తుంటే ట్రామ్ వ్యవస్థ ఒక గొప్ప మార్గం. ఇది ఆసియాలోని పురాతన ట్రామ్ వ్యవస్థలలో ఒకటి. పర్యాటకులుగా చూడటం కూడా సరదాగా ఉంటుంది. తక్కువ దూరాలకు కారు తీసుకోవడానికి బదులుగా నడవడానికి ట్రై చేయండి చేయండి. కోల్‌కతాలోని అనేక ప్రదేశాలు మైదాన్, విక్టోరియా మెమోరియల్ చుట్టూ ఉన్న అనేక మైదానాలు వంటి నడవడానికి అనుమతిస్తాయి.

పర్యావరణ అనుకూల స్థానిక విక్రేతల నుండి కొనుగోలు చేయండి: కోల్‌కతా చిన్న వ్యాపారాలతో నిండిన నగరం. ఇది చేతివృత్తులవారికి కేంద్రంగా ఉంది. భోజనాల కోసం బయటకు వెళ్ళేటప్పుడు, ముందుగా స్థానిక విక్రేతలు, ఉత్పత్తులను తనిఖీ చేయండి. పర్యావరణ అనుకూల వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి, సేంద్రీయ, స్థానికంగా లభించే కాలానుగుణ ఆహారాన్ని అందించే ప్రదేశాలలో తినడానికి ప్రయత్నించండి. కోల్‌కతాలోని అనేక రెస్టారెంట్లు వ్యర్థాలను తగ్గించడం, శాఖాహార ఆహారాన్ని అందించడం ద్వారా పర్యావరణ అనుకూల పద్ధతులను అనుసరిస్తున్నాయి. మీరు సావనీర్‌ల కోసం చూస్తున్నట్లయితే, దక్షిణాపన్, న్యూ మార్కెట్‌ను సందర్శించి, జనపనార, బంకమట్టి ఉపయోగించి చేతితో తయారు చేసిన వస్తువులు తీసుకోండి.

పార్కులు, ఉద్యానవనాలను సందర్శించండి: ఇతర మెట్రోపాలిటన్ నగరాల మాదిరిగానే, కోల్‌కతాలో అందమైన ఉద్యానవనాలు పార్కులు ఉన్నాయి. ఇక్కడ తాజా గాలిని ఆస్వాదించవచ్చు. కోల్‌కతాలో మీ దృష్టిని ఆకర్షించే రెండు పార్కులు న్యూ టౌన్‌లోని ఎకో పార్క్, మైదాన్. హౌరాలోని ఇండియన్ బొటానిక్ గార్డెన్ దక్షిణ ఆసియాలోనే అతిపెద్ద, పురాతన బొటానికల్ గార్డెన్‌లలో ఒకటి. గ్రేట్ బన్యన్ ట్రీ వంటి లెక్కలేనన్ని వృక్ష జాతులను కలిగి ఉన్నందున ప్రకృతి ప్రేమికులను ఆకర్షిస్తాయి.

పర్యావరణ పర్యటనలు, స్థానిక అనుభవాలు: మీ ప్రయాణాన్ని విలువైనదిగా చేసుకోవడానికి, పర్యావరణ పర్యటనలు లేదా సంరక్షణ లక్ష్యంగా ఉన్న సాంస్కృతిక అనుభవాల గురించి ఆలోచించండి. మీరు కోల్‌కతా నుంచి కొన్ని గంటల దూరంలో ఉన్న సుందర్‌బన్స్‌ను సందర్శించవచ్చు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మడ అడవులు, యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం. ఈ పర్యటనలు ఎక్కువగా ఈ ప్రాంతం ప్రత్యేకమైన జీవవైవిధ్యం, సంరక్షణ గురించి అవగాహన కల్పించడంపై కేంద్రీకృతమై ఉన్నాయి. దుర్గా పూజ వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా మీరు జరుపుకోవచ్చు,

# పోడు జీవుల గోడు



అటవీభూముల విషయంలో కాంగ్రెస్ సర్కారు రెండు నాల్కల ధోరణి విస్మయం కలిగిస్తున్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని అటవీ ప్రాంతాన్ని చెరబట్టబోయి భంగపడిన సంగతి తెలిసిందే. అదే సర్కారు గిరిజన ప్రాంతాల్లోని భూములను అటవీ భూములంటూ నానా హంగామా చేస్తున్నది. అడవిబిడ్డలను కడగండ్లపాలు చేస్తున్నది. ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన్న ఘోర దురాగతాలు ఇన్నీఅన్నీ కావు. విద్యార్థులు, బుద్ధిజీవులు కలిసిపోరాడితే గానీ కేంద్ర వర్సిటీ భూములను కాపాడుకోవడం సాధ్యపడలేదు. కానీ, అమాయక గిరిజనుల విషయం అలా కాదు. కొండల్లో, కోనల్లో జీవనం సాగించే అడవి బిడ్డలు పోడు భూములను కాపాడుకునేందుకు నానా అగచాట్లు అనుభవించాల్సి వస్తున్నది. పోలీసుల బూట్ల కింద తండాలు, గూడేలు నలిగిపోతున్నాయి. ప్రతిఘటిస్తే దయాదాక్షిణ్యాలు చూపకుండా, ఆడామగా అనే తేడా లేకుండా నరకం చూపిస్తున్నారు. నిన్నామొన్నటి లగచర్ల నుంచి రంగంపేట, కోసగుంపు వరకు ఇదే తతంగం. 'ప్రాణాలైనా వదులుకుంటం కానీ భూములను వదులుకోబోమ'ని గిరిజనులు అంటే సర్కారు పోలీసు లాఠీని ప్రయోగించి దమనకాండకు దిగుతున్నది. వారు మన పౌరులు, మనం కాపాడాల్సిన పౌరులు అనే స్పృహ లేకుండా తరిమితరిమి కొడుతున్నది. మహిళలపై హింస ప్రయోగించడం సర్కారు కర్కశత్వానికి పరాకాష్ఠ. ఇది ఏ తరహా ప్రజాపాలన?

మొన్నటికిమొన్న రాజన్న సిరిసిల్లా జిల్లాలోని రంగంపల్లిలో పోడు భూములపైకి సర్కారు దండెత్తింది. ఎవుసమే జీవనాధారంగా బతికే రైతన్నల నోటికాడి ముద్ద ఎత్తగొట్టేందుకు సమకట్టింది. ఇంకా పట్టాలివ్వని పోడు భూములను అటవీ భూములంటూ వితండవాదం ముందుకుతెచ్చింది. ప్లాంటేషన్ పేరుతో లాగేసుకునేందుకు సర్కారు ఎత్తులు వేసింది. ఊరు ఊరంతా ఒక్కటై ఎదురుతిరగడంతో తోకముడిచింది. ఇక భద్రాద్రి జిల్లా కోసగుంపులో జరిగిన దారుణాలు లగచర్ల దురాగతాలను మరిపించేలా ఉన్నాయి. శత్రు దేశంపైకి శతఘ్నులు తోలినట్టుగా అక్కడి భూములపైకి సర్కారు జేసీబీలతో దండెత్తింది. ఇదేమిటని ప్రశ్నించిన గిరిజన మహిళలతో ఖాకీలు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నిస్తే నాటిన విత్తనాలు తవ్విపోస్తామంటూ రెచ్చిపోయారు. నిస్సహాయ మహిళలపై కీచకపర్వం సాగించడం పరమ దుర్మార్గం. 18 నెలల పాలనలో ఆదివాసీ గూడేలపై 22 దాడులు జరగడం దారుణం. ఇదేనా కాంగ్రెస్ తెస్తానన్న మార్పు?

నిజమే. ఇదివరకటి బీఆర్ఎస్ పాలన ఎక్కడ? ఇప్పటి కాంగ్రెస్ పాలన ఎక్కడ? ఎంత తేడా. ఎక్కడి నుంచి ఎక్కడకు పడిపోయామని ప్రజలు వాపోతున్నారు. సుదీర్ఘకాలంగా తండాలు, గూడేలు కోరుకున్న స్వయంపాలన అవకాశాలు కల్పిస్తూ వాటిని గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం. 'మావ నాటే మావ రాజ్' నినాదాన్ని నిజం చేసింది. జీవనాధారమైన పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తూ గిరిపుత్రులకు పట్టాలు పంపిణీ చేసి రికార్డు సృష్టించింది. 'మావ జమీన్.. మావ పట్టా' నినాదాన్ని సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశవ్యాప్తంగా అటవీ హక్కుల చట్టం అమల్లోకి వచ్చాక ఏకకాలంలో నాలుగు లక్షల పైచిలుకు ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయడం ఓ చరిత్ర. ప్రస్తుత కాంగ్రెస్ మంత్రి సీతక్క తల్లిదండ్రులు కూడా లబ్ధిదారుల్లో ఉండటం విశేషం. గిరిపుత్రులు ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుని హాయిగా జీవిస్తారనే చల్లని తలంపుతో ఈ మార్పులు ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ సర్కారు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ సర్కారు గిరిజనులను వారికి ప్రాణసమానమైన భూమికి దూరం చేసేందుకు వికృత మార్గాలు అనుసరించడం దుర్మార్గం.

# బ్లాక్ వాటర్ అంటే ఏమిటి? ఈ నీటిని తాగడం వలన కలిగే ప్రయోజనాలు ఏమిటంటే..





సెలబ్రిటీల జీవితం గురించి తెలుసుకోవడానికి అభిమానులు చాలా ఉత్సాహాన్ని చూపిస్తారు. సెలబ్రేటీలు ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకూ తినే ఆహారం, తాగే నీరు వరకూ ప్రతి విషయాన్ని తెలుసుకునేందుకు ఆసక్తిని చూపిస్తారు. చాలా మంది సెలబ్రిటీలు బ్లాక్ నీటిని తాగుతూ కనిపిస్తారు. అయితే ఈ బ్లాక్ నీటికి, సాధారణ నీటికి మధ్య తేడా ఏమిటో మీకు తెలుసా? ఇది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందంటే? క్రికెటర్లు అయినా, బాలీవుడ్ స్టార్లు అయినా, సెలబ్రిటీలు తమ స్టైల్, ఫిట్‌నెస్, ఆహారపు అలవాట్లకు సంబంధించిన వార్తలతో చర్చల్లోనే ఉంటారు. ఎందుకంటే అభిమానులు సెలబ్రిటీల గురించి ప్రతిదీ తెలుసుకోవాలనుకుంటున్నారు. విరాట్ కోహ్లీ నుంచి శ్రుతి హాసన్ , మలైకా అరోరా వరకు ప్రతి ఒక్కరూ బ్లాక్ వాటర్ తాగడం చూస్తారు. నీరు మన దినచర్యలో ఒక ముఖ్యమైన భాగం. తద్వారా తాగే నీటిలో ఎటువంటి మలినాలు ఉండవు. సహజంగా లభించే నీటిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి. ప్రస్తుతం బ్లాక్ వాటర్ సెలబ్రిటీలలో బాగా ప్రాచుర్యం పొందింది. బ్లాక్ వాటర్ సాధారణ నీటి కంటే ఎందుకు భిన్నంగా ఉంటుంది? ఈ రోజు ఆ విషయాలను తెలుసుకుందాం.

సెలబ్రిటీలు బ్లాక్ వాటర్ తాగుతారు. దీని రుచి దాదాపు సాధారణ నీటి మాదిరిగానే ఉంటుంది. అయితే ఈ నీటి ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. ఈ నల్ల నీళ్ళను ప్రత్యేకంగా చూపించేందుకు ఈ నీటిలో పోషక విలువలు వంటి అనేక కారణాలు ఉన్నాయి. ఈ నీళ్ళు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్లాక్ వాటర్ ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం. స్థాయి తేడా సెలబ్రిటీలు త్రాగే బ్లాక్ వాటర్ ఆల్కలీన్ వాటర్. సాధారణ నీటి 6 నుంచి 7 మధ్య ఉన్నప్పటికీ.. ఈ బ్లాక్ వాటర్ 7 కంటే ఎక్కువగా ఉంటుంది. అంటే 8 లేదా 9. ఇది శరీరంలోని ఆమ్లత్వాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కనుక ఈ వాటర్ ఆమ్ల సమస్యను కలిగించదు. ఇది మీ చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఫిట్‌గా ఉండటానికి సహాయపడుతుంది. ఖనిజ లవణాలు ఎక్కువ కొన్ని ఖనిజాలు నీటిలో సహజంగా కనిపిస్తాయి. అయితే నీటిని ఫిల్టర్ చేసినప్పుడు.. కొన్నిసార్లు ఈ ఖనిజాలు నాశనమవుతాయి. బ్లాక్ వాటర్ లో అనేక ఖనిజాలను విడిగా కలుపుతారు. ఇవి శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. బ్లాక్ వాటర్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటంటే ఆల్కలీన్ బ్లాక్ వాటర్ తాగడం వల్ల శరీరం విషాన్ని తొలగిస్తుంది. దీని %జూం% స్థాయి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. సాధారణ నీటి కంటే బ్లాక్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఎక్కువ సహాయపడుతుంది. దీనితో పాటు బ్లాక్ వాటర్ వల్ల రక్తంలో చక్కెర నియంత్రణ, మెరుగైన నిద్ర, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం వంటి కొన్ని ఇతర ప్రయోజనాలు కూడా పరిగణించబడతాయి. ఎముకలు బలంగా ఉంటాయి. ఇది తెలుసుకోవడం ముఖ్యం బ్లాక్ వాటర్ ఎంత ప్రయోజనకరంగా ఉంటుందనే విషయంపై చాలా పరిమితమైన శాస్త్రీయ ఆధారాలు ఉన్నాయి. ఈ బ్లాక్ వాటర్ ఎటువంటి వ్యాధిని నయం చేయడంలో సహాయపడదు. ఆల్కలీన్, ఖనిజాల పరిమాణం కారణంగా ఈ నీటిని తాగడం ఆరోగ్యంగా ఉండటానికి ఒక ఎంపికగా మాత్రమే త్రాగవచ్చు. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, మీ ఆహారంలో బ్లాక్ వాటర్‌ను చేర్చుకునే ముందు, ఖచ్చితంగా వైద్యుడిని లేదా సర్టిఫైడ్ డైటీషియన్‌ను సంప్రదించండి.

# చిట్టి కారు వచ్చేస్తుంది.. 30 మినట్స్ ఛార్జ్‌తో 245 కి.మీ రేంజ్.. అదిరిపోయే లుక్‌లో..

ఎలక్ట్రిక్ కార్ల ప్రపంచంలోకి ఒక చిన్న కారు ప్రవేశించబోతోంది. ఈ కారు చాలా చిన్నగా ఉంటుంది. ట్రాఫిక్ ఉండే సిటీల్లో ఇది బాగా ఉపయోగపడుతుంది . ఈ కారు ఒకసారి ఛార్జ్ చేస్తే 245 కి.మీ. వరకు వెళ్లొచ్చు. 30 నిమిషాల్లో ఛార్జ్ అయిపోతుంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్ల ట్రెండ్ జోరుగా నడుస్తోంది. ప్రధాన కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ కార్లలో కొత్త కొత్త మోడల్స్ లాంచ్ చేస్తున్నాయి. హెూండా అతి త్వరలో చాలా చిన్న ఎలక్ట్రిక్ కారును విడుదల చేయబోతోంది. హెూండా %చీ-ూఅవ వ% పేరుతో మార్కెట్లో లాంచ్ చేయనుంది. ఇప్పటివరకు కంపెనీ తయారు చేసిన అత్యంత కాంపాక్ట్ ఎలక్ట్రిక్ కారు ఇదే కావడం గమనార్హం. గుడ్‌వుడ్ ఫెస్టివల్ ఆఫ్ స్పీడ్‌లో హెూండా తన ఫ్యూచరిస్టిక్ సూపర్ ఈవీ కాన్సెప్ట్‌లో దీనిని మొదటిసారి ప్రదర్శించింది. ఈ మోడల్ హైటెక్, ప్రయోగాత్మక కాన్సెప్ట్ కాకుండా రోజువారీ ఉపయోగం కోసం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. హెూండా దీనిని సెప్టెంబర్‌లో జపాన్‌లో, తరువాత యూకేలో లాంచ్ చేసే అవకాశాలు ఉన్నాయి.హెూండా ఎన్ వన్ ఈ..ఎలక్ట్రిక్ ప్లాట్‌ను %చీ-ఋఅ వ% నుంచి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. %చీ-ఋఅ వ% ఒకే ఛార్జ్‌లో దాదాపు 245 కి.మీ దూరం వెళు ్తంది. దీనికి 50 కి.వా. డీసీ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంటుంది. ఇది బ్యాటరీని కేవలం 30 నిమిషాల్లోనే ఛార్జ్ చేయగలదు. ఈ ఫీచర్ %చీ-ూఅవ వ%లో కూడా అందుబాటులో ఉంటుంది. నివేదికల ప్రకారం, దీని పవర్ అవుట్‌పుట్ దాదాపు 63 %ఎష్ట్రజూ% ఉంటుంది. ఇక్కడ చూడాల్సింది పవర్ కాదని.. ఈజీ డ్రైవింగ్, మంచి మైలేజ్, తక్కువ ధరను అని నిపుణులు చెబుతున్నారు. అద్భుతమైన ఫీచర్స్..ఈ కారు క్యాబిన్ డిజైన్ చాలా సింపుల్‌గా ఉంటుంది. డాష్‌బోర్డ్‌లో ముఖ్యమైన కంట్రోల్స్ కోసం ఫిజికల్ బటన్లు, రోటరీ డయల్, డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే క్రింద ఒక చిన్న షెల్ఫ్ ఉన్నాయి. ఇది 50:50 స్ప్లిట్ ఫోల్డింగ్ సీట్లను కలిగి ఉంది. దీనివల్ల అవసరమైతే సీట్లను ఫోల్డ్ చేసి లగేజీ ఎక్కువ పెట్టుకోవచ్చు. ఈ కారు యొక్క ప్రత్యేక లక్షణం వెహికల్-టు-లోడ్.. దీని సహాయంతో ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లను ఛార్జ్ చేయవచ్చు. దీన్ని కోసం



అడాప్టర్‌ను వాడాల్సి ఉంటుంది.కారు డిజైన్..?కారు డిజైన్ సూపర్ కాన్సెప్ట్‌కి అనుగుణంగా ఉంటుంది. కానీ ఇది సరళంగా, యూజర్ ఫ్రెండ్లీగా తయారు చేయబడింది. ఈ కారు రెట్రో స్టైల్ బాక్సీ లుక్, రౌండ్ హెడ్‌ల్యాంప్‌లు, ఫ్రంట్ బంపర్‌లో కొద్దిగా వంపుతిరిగిన డిజైన్‌ను కలిగి ఉంది. గ్రిల్ పూర్తిగా మూసివేసి ఉంటుంది. ఛార్జింగ్ పోర్టును సైతం బాగా ఇంటిగ్రేట్ చేశారు.సైజు ఎంత ఉంటుందిఈ కారు పొడవు దాదాపు 3,400 మి.మీ. ఉంటుందని అంచాన వేస్తున్నారు. దీన్ని అప్‌రైట్ అప్పియరెన్స్, కాంపాక్ట్ సైజ్, సింపుల్ డిజైన్ అందరినీ ఆకట్టుకుంటుంది. తక్కువ ధరలో సింపుల్ కారు కావాలనుకునే వారికి ఇది బెస్ట్ ఛాయిస్.

# ఈ కారు రికార్డ్ స్థాయిలో అమ్మకాలు.. 80 దేశాలలో ఆధిపత్యం చెలాయిస్తోంది

ఇది భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల ఎగుమతిదారుగా కొనసాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే కంపెనీ 96,000 కంటే ఎక్కువ కార్లను విదేశాలకు ఎగుమతి చేసింది. భారతదేశం మొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమతుల్లో 47% రికార్డు వాటాను సాధించింది. ప్రస్తుతం..భారతదేశంలో దాదాపు 2 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మారుతి ఫ్రాంక్స్ అంతర్జాతీయ మార్కెట్లో అద్భుతాలు చేసింది. మారుతి ఫ్రాంక్స్ 25 నెలల్లో 1 లక్ష యూనిట్లకు పైగా ఎగుమతి సంఖ్యను దాటింది. ఈ సంఖ్య భారతదేశ ఆటోమొబైల్ ఎగుమతి పరిశ్రమకు ఒక ముఖ్యమైన విజయం. మారుతి సుజుకి తన ఫ్రాంక్స్ భారతదేశంలో అత్యంత వేగంగా ఎగుమతి చేయబడిన క్రాస్‌ఓవర్ %ాఖఌ%గా మారిందని, ఇది 1 లక్ష ఎగుమతి యూనిట్ల సంఖ్యను దాటిందని కంపెనీ తెలిపింది.ఇది కూడా చదవండి: కస్టమర్లకు అలర్ట్.. ఆగస్టులో 15 రోజుల బ్యాంకులకు సెలవులుమారుతి సుజుకి ఫ్రాంక్స్ కారు గుజరాత్ ప్లాంట్‌లో మాత్రమే తయారు అవుతుంది. ఇది భారతదేశంలో ఏప్రిల్ 2023లో ప్రారంభించారు. దాని ఎగుమతి కూడా అదే సంవత్సరం నుండి ప్రారంభమైంది. నేడు ఈ కారు లాటిన్ అమెరికా, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా వంటి పెద్ద మార్కెట్లతో సహా 80 కి పైగా దేశాలకు సరఫరా అవుతోంది. దీనికి జపాన్‌లో అత్యధిక డిమాండ్ ఉంది.దాని కారణంగా దాని ఎగుమతి కూడా భారీగా ఉంది.మారుతి సుజుకి ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే 69,000 కంటే ఎక్కువ ఫోర్డ్ కార్లు విదేశాలకు రవాణా అయ్యాయి. దీనితో ఆ సంవత్సరం భారతదేశం నుండి అత్యధికంగా ఎగుమతి చేయబడిన ప్యాసింజర్ కారుగా ఇది నిలిచింది. కంపెనీ ఎగుమతులు నిరంతరం పెరుగుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లలో తన పట్టును బలపరుస్తున్నాయని ఇది చూపిస్తుంది.ఈ దేశాలలో అత్యధిక డిమాండ్:మారుతి సుజుకి వరుసగా నాలుగు సంవత్సరాలుగా భారతదేశంలో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల ఎగుమతిదారుగా కొనసాగుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే కంపెనీ 96,000 కంటే ఎక్కువ కార్లను విదేశాలకు ఎగుమతి చేసింది. భారతదేశం మొత్తం ప్యాసింజర్ వాహనాల ఎగుమతుల్లో 47% రికార్డు వాటాను సాధించింది. ప్రస్తుతం కంపెనీ 17 వేర్వేరు మోడళ్లను దాదాపు 100 దేశాలకు ఎగుమతి చేస్తుంది. దీని ప్రధాన మార్కెట్లలో దక్షిణాఫ్రికా, జపాన్, సౌదీ అరేబియా ఉన్నాయి.ఈ వాహనాలకు డిమాండ్ కూడా పెరిగింది:2024-25 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మొత్తం 3.3




లక్షలకు పైగా వాహనాలను ఎగుమతి చేసింది. ఇది ఇప్పటివరకు అతిపెద్ద సంఖ్య. అలాగే గత సంవత్సరం కంటే 17.5% ఎక్కువ. ఫ్రాంక్స్ కాకుండా జిమ్నీ, బాలెనో, స్విఫ్ట్, డిజైర్ కూడా ఈ వృద్ధికి గణనీయంగా దోహదపడ్డాయి. భారతదేశంలో ఫ్రాంక్స్ ధర రూ.7.54 లక్షల నుండి రూ.13.06 లక్షల వరకు (ఎక్స్-షోరూమ్) ఉంటుంది.ఇది కూడా చదవండి: కేవలం రూ.54వేలకే 130కిమీ రేంజ్ ఇచ్చే ఎలక్ట్రిక్ స్కూటర్.. డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదుమారుతి ఫ్రాన్స్ లక్షణాలు:మారుతి సుజుకి నుండి టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో వచ్చే ఏకైక కారు ఫ్రాంక్స్. ఈ ఇంజిన్ 99 పవర్, 147 టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీనికి 5-స్పీడ్ మాన్యువల్, 6-స్పీడ్ ఆటోమేటిక్ (ప్యాడిల్ షిఫ్టర్‌తో) గేర్‌బాక్స్ ఎంపిక ఉంది. దీనితో పాటు, దీనికి 89 %ఎష్ట్రజూ% పవర్, 113 టార్క్ ఉత్పత్తి చేసే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ కూడా ఉంది. దీని కోసం 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ (ఆటోమేటిక్) గేర్‌బాక్స్ ఎంపిక అందించింది. ఫ్రాంక్స్‌లో అదే 1.2 లీటర్ ఇంజిన్ ఆధారంగా వేరియంట్ కూడా ఉంది.

# బంగారం స్వచ్ఛతను ఎలా గుర్తిస్తారు? క్యారెట్ల మధ్య తేడా ఏంటి?

ప్రజలు బంగారం కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. వినియోగదారులు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (%దీ×ూ%) హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది. అలాగే..బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు %×ూ% (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు.22, 24 క్యారెట్ల మధ్య తేడా ఏమిటో తెలుసా?బంగారంలో క్యారెట్ల రకాలుభారతదేశంలోని బెస్ట్ మైలేజీ ఇచ్చే టాప్ 5 కార్లు.. ధర తక్కువే..!24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దీనిని స్వచ్ఛమైన బంగారం అని కూడా పిలుస్తారు. 24 క్యారెట్ల కంటే ఎక్కువ బంగారం రూపం లేదని మీరు తెలుసుకోవాలి. భారతదేశంలో బంగారం ధర ప్రతిరోజూ మారుతూ ఉంటుంది. కానీ ఇది బంగారం స్వచ్ఛమైన రూపం కాబట్టి, ఇది సహజంగా 22 క్యారెట్ లేదా 18 క్యారెట్ కంటే ఖరీదైనది. అయితే, ఇది పెట్టుబడి ప్రయోజనాల కోసం సరిపోతుంది.22 క్యారెట్ బంగారం: ఇందులో రాగి, జింక్ వంటి ఇతర లోహాల 2 భాగాలతో కలిపి 22 భాగాల బంగారం ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారు చేయలేము కాబట్టి 22 క్యారెట్ల బంగారం ఆభరణాల తయారీకి అనుకూలంగా ఉంటుంది. ఈ క్యారెట్ బంగారాన్ని '916 బంగారం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే ఇందులో 91.67% స్వచ్ఛమైన బంగారం ఉంటుంది.18 క్యారెట్ బంగారం: ఇందులో 18 భాగాల బంగారం, 6 ఇతర లోహాలు ఉంటాయి. 18 క్యారెట్ బంగారం 75% బంగారానికి సమానం, మిగిలిన 25% జింక్, రాగి, నికెల్ మొదలైన ఇతర లోహాలను కలిగి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంలోని అదనపు లోహాలు 24 క్యారెట్, 22 క్యారెట్ల కంటే గట్టివి, మన్నికైనవి.14 క్యారెట్ బంగారం: ఇది 58.3% బంగారం, 41.7% ఇతర లోహాలతో రూపొందించి ఉంటుంది. 18 క్యారెట్ల బంగారంతో పోలిస్తే 14 క్యారెట్ ఎక్కువ మన్నికైనది, చౌకైనది. 14 క్యారెట్ల బంగారు ఆభరణాలు రోజువారీ వినియోగానికి మంచివి.18, 22 క్యారెట్ల బంగారం కంటే ధరించడానికి మరింత అనుకూలంగా ఉంటాయి.క్యారెట్ ఉపయోగించి బంగారం స్వచ్ఛతను ఎలా కొలుస్తారు?మీరు కొనుగోలు చేసే బంగారు ఆభరణాలలో ఎంత బంగారం ఉందో క్యారెట్ ద్వారా తెలుసుకోవడం చాలా సులభం. ఉదాహరణకు, మీరు 14 క్యారెట్ల బంగారంతో కూడిన ఉంగరాన్ని కొనుగోలు చేసినట్లయితే బంగారం స్వచ్ఛతను 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు కాబట్టి, 14ని 24తో భాగిస్తే మీకు 0.583 వస్తుంది. అంటే మీ 14 క్యారెట్ల బంగారు ఉంగరంలో 58.3% బంగారం ఉంటుంది.బంగారు క్యారెట్ అంటే ఏమిటి?22 క్యారెట్ల



బంగారం, 24 క్యారెట్ల బంగారం మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకునే ముందు, మీరు క్యారెట్ అంటే ఏమిటో తెలుసుకోవాలి. ఇది బంగారం స్వచ్ఛతను కొలవడానికి ఉపయోగించే పదం. క్యారెట్ విలువ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది. ఇది 0 నుండి 24 స్కేల్‌లో కొలుస్తారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, 24 క్యారెట్ల బంగారం మీరు కొనుగోలు చేయగల స్వచ్ఛమైన బంగారం. రాగి, నికెల్, వెండి, పల్లాడియం వంటి ఇతర లోహాలు బంగారాన్ని బలోపేతం చేయడానికి మరియు ఆభరణాలను ఉత్పత్తి చేయడానికి జోడిస్తారు. అందువలన, క్యారెట్ అనేది ఇతర లోహాలు లేదా మిశ్రమాలకు బంగారం నిష్పత్తిని కూడా కొలమానం అని చెప్పవచ్చు.మిస్డ్ కాల్ ద్వారా ధరలు:మీరు 22 క్యారెట్, 18 క్యారెట్ల బంగారు ఆభరణాల రిటైల్ ధరను తెలుసుకోవడానికి 8955664433కి మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. రేట్లు ద్వారా అందుబాటులో ఉంటాయి. ఇది కాకుండా, నిరంతర అప్‌డేట్‌ల గురించి సమాచారం కోసం మీరులేదా ని సందర్శించవచ్చు. బంగారం ధరలు జీఎస్టీ, ఇతర ఛార్జీలను కలిపి ఉండవు. ఖచ్చితమైన ధరల కోసం మీ స్థానిక ఆభరణాల వ్యాపారిని సంప్రదించవచ్చు.హాల్‌మార్క్‌ను గుర్తుంచుకోండి:ప్రజలు బంగారం కొనుగోలు చేసేటప్పుడు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. వినియోగదారులు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది. హాల్‌మార్కింగ్ స్కీమ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ యాక్ట్, నియమాలు మరియు నిబంధనల ప్రకారం పనిచేస్తుంది.

# ఇండియాలో ఎలన్ మస్క్ స్టార్ లింక్‌పై పరిమితులు..! తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం స్టార్ లింక్ కంపెనీకి భారతదేశంలో 20 లక్షల కనెక్షన్ల పరిమితి విధించింది. టెలికాం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇది %దీూచీ%, ఇతర టెలికాం కంపెనీలకు ఉపశమనం కలిగించింది. స్టార్ లింక్ 200 %వీఎజూం% వేగం అందిస్తుందని, కానీ దాని సామర్థ్యం పరిమితం అని ప్రభుత్వం తెలిపింది.ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్ కంపెనీకి ఇండియాలో పరిమితులు ఉంటాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలు అందించే స్టార్‌లింక్ భారతదేశంలో 20 లక్షల కనెక్షన్‌లను మాత్రమే కలిగి ఉంటుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సోమవారం వెల్లడించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్, ఇతర టెలికాం కంపెనీలకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు.బిఎస్ఎన్ఎల్ సమీక్ష సమావేశంలో టెలికాం శాఖ సహాయ మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. స్టార్‌లింక్ భారతదేశంలో 20 లక్షల మంది కస్టమర్లను మాత్రమే కలిగి ఉంటుంది. 200 వరకు వేగాన్ని అందిస్తుంది. అది టెలికాం సేవలను ప్రభావితం చేయదు అని మంత్రి అన్నారు. గణనీయమైన ఉనికిని కలిగి ఉన్న గ్రామీణ, మారుమూల ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని శాట్కామ్ సేవలు అందించాలని భావిస్తున్నారు. స్టార్‌లింక్ కనెక్షన్‌లపై పరిమితి దాని ప్రస్తుత సామర్థ్యం కారణంగా ఉందని పేర్కొన్నారు.శాట్‌కామ్ సేవలకు ముందస్తు ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుందని, నెలవారీ ఖర్చు దాదాపు రూ.3,000 ఉండవచ్చని మంత్రి అన్నారు. బిఎస్ఎన్ఎల్ 4జి రోల్ అవుట్ పూర్తయిందని, ప్రస్తుతానికి టారిఫ్‌లను పెంచే ఆలోచన లేదని మంత్రి అన్నారు. మాకు మార్కెట్ ముందు కావాలి. సుంకాల పెంపుదల ప్రణాళిక లేదు అని ఆయన అన్నారు. సేవలను అందుబాటులోకి తీసుకురావడం వల్ల ప్రస్తుత ఆర్థిక



సంవత్సరం మొదటి త్రైమాసికంలో ఆదాయంలో 20-30 శాతం పెరుగుదల కనిపించిందని, సాంకేతికత స్థిరపడుతోందని మంత్రి అన్నారు.

# ఇకపై పిన్‌తో పనిలేదు.. ఇలా చేస్తే వెంటనే ట్రాన్సాక్షన్.. త్వరలోనే..




యూపీఐ ద్వారా లావాదేవీలు చేసే వినియోగదారుల కోసం చెల్లింపు వ్యవస్థలో నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పెద్ద మార్పు తీసుకురాబోతోంది. త్వరలో యూపీఐలో బయోమెట్రిక్ అప్‌డేట్ చేయనుంది. దీన్ని ప్రకారం పిన్ లేకుండానే చెల్లింపు చేయవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో తెలుసుకుందాం..ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటిల్ పేమెంట్సే.. కూరగాయల నుంచి పెద్ద పెద్ద ట్రాన్సాక్షన్ వరకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం యాప్స్?నే వాడుతున్నారు. యూపీఐ ఛార్జీలపై ఎటువంటి ఛార్జీలు లేకపోవడం కూడా డిజిటల్ పేమెంట్స్ పెరగడానికి ఓ కారణంగా. ఇక ఎప్పటికప్పుడు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అప్ డేట్స్ తీసుకొస్తూనే ఉంది. ఇప్పటికే యూపీఐ బ్యాలెన్స్ చెకింగ్ వంటి వాటిపై లిమిట్ పెట్టింది. ఈ క్రమంలో ప్రజలకు ట్రాన్సాక్షన్ ఈజీగా అయ్యేలా మరో అప్?డేట్ తీసుకొచ్చేందుకు ఎన్?పీసీఐ సిద్ధమైంది. ఇది యూపీఐ చెల్లింపులు చేసే వ్యక్తులకు ఒక గుడ్ న్యూస్?గా చెప్పొచ్చు. వినియోగదారులు పిన్ నమోదు చేయకుండానే యూపీఐ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. యూపీఐలో బయోమెట్రిక్ అప్‌డేట్‌ను తీసుకురావడానికి ఎన్?పీసీఐ సన్నాహాలు చేస్తోంది. ఇకపై యూజర్స్ పిన్ ఎంటర్ చేయకుండానే ఫేస్ లేదా ఫింగర్ ద్వారా ట్రాన్సాక్షన్ చేయవచ్చు. అయితే పిన్ కోసం కూడా ఆప్షన్ ఉంటుంది.ఇది ఎలా పని చేస్తుంది?యూపీఐలో బయోమెట్రిక్ అప్‌డేట్?తో వినియోగదారులు చెల్లింపు చేయడానికి పిన్ నమోదు చేయవలసిన అవసరం లేదు. ఫేస్ లేదా ఫింగర్ ను యూజ్ చేస్తే సరిపోతుంది. అనేక పిన్ నంబర్‌లను గుర్తుంచుకోవడంలో ఇబ్బంది పడుతున్న వారికి ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుందనే దాని గురించి స్పష్టమైన సమాచారం లేదు. కొన్ని అప్‌డేట్‌ల ప్రకారం.. బయోమెట్రిక్ అప్‌డేట్ తర్వాత మీరు క్యూఆర్ స్కాన్ చేసినప్పుడు, బయోమెట్రిక్ అంటే ఫింగర్ లేదా ఫేస్ ఆప్షన్ పిన్‌తో పాటు వచ్చే అవకాశం ఉంది. వినియోగదారులు దానిపై క్లిక్ చేస్తే పేమెంట్ అయిపోతుంది.ఈజీ %-% భద్రతబయోమెట్రిక్ అప్?డేట్?తో ఎక్కువ చదువుకోని కూడా ఈజీగా ట్రాన్సాక్షన్ చేయవచ్చు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో వారికి బాగా ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ప్రజలు ఎన్నో యాప్స్ వాడుతూ.. అన్ని పిన్ నంబర్లను గుర్తుంచుకోవడం కష్టంగా మారుతుంది. ఫోన్ పాస్‌వర్డ్ నుండి ఏటీమ్ వరకు అనేక నంబర్‌లను గుర్తుంచుకోవడం సులభం కాదు. ఒక్కోసారి మర్చిపోయే అవకాశాలు ఉన్నాయి. ఈ అప్?డేట్? అటువంటి వారికి బాగా ఉపయోగపడుతుంది. భద్రత పరంగానూ బయోమెట్రిక్ సురక్షితమైనది. మీరు తప్ప దానిని ఎవరూ యాక్సెస్ చేయలేరు.

# వినియోగదారులకు అలర్ట్..

## ఆగస్ట్ నెలలో బ్యాంకులకు 15 రోజులు సెలవులు




ఆగస్ట్ నెలలోని అన్ని ఆదివారాలు వారాంతపు సెలవులు ఉన్నాయి. ప్రాంతీయ, స్థానిక అవసరాల కారణంగా భారతదేశంలోని రాష్ట్రాల వారీగా సెలవులు మారవచ్చని మీరు గమనించాలి. మీరు ఎక్కువగా బ్యాంకు పనుల నిమిత్తం వెళ్తున్నట్లయితే బ్యాంకుల సెలవుల జాబితాను..జూలై నెల ముగియబోతోంది. ఆగస్టు 2025కి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) బ్యాంకు సెలవులను జారీ చేస్తుంటుంది. మొత్తం మీద ఈ నెలలో స్వాతంత్ర్య దినోత్సవం, గణేష్ చతుర్థి, జన్మాష్టమి, ఇతర ప్రాంతీయ వేడుకలు, శని, ఆదివారపు సెలవులతో సహా మొత్తం 15 హాలిడేస్ రానున్నాయి. భారతదేశంలోని అన్ని బ్యాంకులు , ప్రభుత్వ, ప్రైవేట్, రెండవ, నాల్గవ శనివారాలను సెలవు దినంగా పరిగణిస్తాయి. నెలలోని అన్ని ఆదివారాలు వారాంతపు సెలవులు ఉన్నాయి. ప్రాంతీయ, స్థానిక అవసరాల కారణంగా భారతదేశంలోని రాష్ట్రాల వారీగా సెలవులు మారవచ్చని మీరు గమనించాలి. మీరు ఎక్కువగా బ్యాంకు పనుల నిమిత్తం వెళ్తున్నట్లయితే బ్యాంకుల సెలవుల జాబితాను తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఈ సెలవులన్ని కూడా అన్ని రాష్ట్రాలకు వర్తించవు. ఆయా రాష్ట్రాల పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి ఉంటాయని గుర్తించుకోండి.

# 2025%-%2026లో

## లాంచ్ కానున్న టాప్ 5 ఎలక్ట్రిక్ స్కూటర్లు



ఎలక్ట్రిక్ స్కూటర్లు స్మార్ట్, రోజువారీ ప్రయాణానికి త్వరగా ఇష్టమైన ఎంపికగా మారుతున్నాయి. 2025,2026 లో విడుదలయ్యే మోడల్స్ కేవలం ఆకుపచ్చ రంగులోకి మారడం గురించి మాత్రమే కాదు. అవి స్టైల్, స్మార్ట్ టెక్, అధిక పనితీరుతో ఉన్నాయి. ఈ..మీరు ఎలక్ట్రిక్ స్కూటర్‌కి మారాలని ఆలోచిస్తుంటే , ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదేమో. ఇంధన ధరలు తగ్గే సూచనలు కనిపించడం లేదు. నగరాలు రోజురోజుకూ రద్దీగా మారుతున్నాయి. ఎలక్ట్రిక్ స్కూటర్లు స్మార్ట్, రోజువారీ ప్రయాణానికి త్వరగా ఇష్టమైన ఎంపికగా మారుతున్నాయి. 2025,2026 లో విడుదలయ్యే మోడల్స్ కేవలం ఆకుపచ్చ రంగులోకి మారడం గురించి మాత్రమే కాదు. అవి స్టైల్, స్మార్ట్ టెక్, అధిక పనితీరుతో ఉన్నాయి. ఈ బ్లాగులో భారతదేశానికి త్వరలో వస్తున్న ఐదు అత్యంత ఎదురుచూస్తున్న ఎలక్ట్రిక్ స్కూటర్ల గురించి తెలుసుకుందాం.రాబోయే టాప్ 5 ఎలక్ట్రిక్ స్కూటర్ల వివరాలు:1. గోగోరో 2 సిరీస్ఇది టెక్ ప్రియుల కోసం తయారు చేశారు. గొగోరో బ్యాటరీ-మార్పిడి సాంకేతికతకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. మీరు దానిని ప్లగ్ ఇన్ చేయవలసిన అవసరం కూడా లేదు. స్వాప్ స్టేషన్‌లోకి వెళ్లి కొత్త బ్యాటరీని తీసుకుని బయలుదేరాల్సిందే.

# స్పోర్ట్స్

# మరో ఉదయం మూవీ

## ఐసీసీ ర్యాంకింగ్స్- 20ల్లో టాప్?లోకి
# దూసుకొచ్చిన అభిషేక్- టెస్టుల్లో బుమ్రా, జడేజా!



### ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల- అగ్రస్థానంలో అభిషేక్ శర్మ, బుమ్రా, జడేజా

2025: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్?లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్?లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్?తో జరిగిన ఐదు టీ20ల సిరీస్?కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.

### ఆల్ రౌండర్స్ విభాగంలో జడేజా టాప్

కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్?ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్?లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్?గా నిలిచాడు. బంగ్లాదేశ్?కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్?లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్?లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్?లో జరిగిన నాలుగో టెస్ట్?లో తన కెరీర్?లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్?లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.

### టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్

ఇక, టెస్టు ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్? జో రూట్ టాప్ ప్లేస్?ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్?లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుమా టాప్-5లో ఉన్నారు.

### టెస్టుల్లో బౌలింగ్ విభాగంలో ఎవరంటే?

టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్?లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్?లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరచుకుని 14వ ప్లేస్?లో నిలిచాడు.

### టీ20 ర్యాకింగ్స్

టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్?లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్?లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్?కు చెందిన జాకబ్ డప్ఫే టాప్?లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.

## భారత చివరి టెస్ట్ మ్యాచ్‌కు వర్షం అంతరాయం..
# మనకు లాభమా, నష్టమా..



ఇంగ్లండ్ జట్టుతో జరగనున్న భారత చివరి టెస్ట్ మ్యాచ్‌కు వర్షం ప్రభావం ఉంది. ఈ విషయాన్ని అక్యూ వెదర్ తెలిపింది. అయితే వర్షం అంతరాయం భారత జట్టుకు లాభమా లేక నష్టమా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

ఆండర్సన్-టెండుల్కర్ ట్రోఫీ 2025లో ఐదవ, చివరి టెస్ట్ మ్యాచ్ కోసం వేదిక సిద్ధమైంది. జూలై 31న మధ్యాహ్నం 3.30 గంటల నుంచి లండన్‌లోని ది ఓవల్‌లో ఇంగ్లండ్, భారత జట్లు తలపడనున్నాయి. ఇప్పటివరకు ఈ రెండు జట్లు నాలుగు టెస్ట్ మ్యాచ్‌లలో పోటీపడ్డాయి. ఇంగ్లండ్ మొదటి, మూడో టెస్ట్‌లలో విజయం సాధించగా, భారత్ రెండవ టెస్ట్‌లో గెలిచింది, నాల్గవ టెస్ట్ డ్రాగా ముగిసింది. ఈ నేపథ్యంలో సిరీస్‌లో ఇంగ్లండ్ ఆధిపత్యంలో ఉండగా, చివరి టెస్ట్‌లో భారత్‌పై ఒత్తిడి ఉంది. ఈ మ్యాచ్‌లో ఇండియా ఓటమి ఇంగ్లాండ్‌కు సిరీస్ విజయాన్ని అందిస్తుంది. అందుకే భారత జట్టు పూర్తి శక్తితో ఆడి, 2-2 స్కోర్‌తో సిరీస్‌ను సమం చేయాలని లక్ష్యంతో ఉంది.

### మొదటి రోజు వర్షం ప్రభావం

కానీ మ్యాచ్ మొదటి రోజు వాతావరణం అభిమానులకు నిరాశ కలిగించేలా ఉంది. లండన్‌లో వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఎక్కువగా ఉందని అక్యూ వెదర్ సూచిస్తోంది. ఉదయం సమయంలో వర్షం ఎక్కువగా కురిసే అవకాశం ఉండగా, మధ్యాహ్నం సమయంలో కొద్దిపాటి మేఘావృతం ఉంటుందని తెలుస్తోంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వర్షం కురిసే అవకాశం 50 శాతం ఉండగా, 85 శాతం మేఘావృతమై ఉంటుందని అంచనా. ఈ పరిస్థితుల్లో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది.


భారత్‌కు లాభమా, నష్టమా?

వర్షం ఆటంకం కలిగిస్తే, దాని ప్రభావం భారత జట్టుపై ఎలా ఉంటుంది. వర్షం వల్ల మ్యాచ్ డ్రాగా ముగిస్తే, ఇంగ్లాండ్ సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఇది భారత్‌కు నష్టం కలిగించే అంశమని చెప్పవచ్చు. మరోవైపు, వర్షం వల్ల ఆట సమయం తగ్గితే, భారత బ్యాట్స్‌మెన్‌లపై ఒత్తిడి పెరుగుతుంది. వారు తక్కువ సమయంలో మంచి స్కోర్ సాధించేందుకు ప్రయత్నించవచ్చు. కానీ భారత బౌలర్లు మేఘావృత వాతావరణంలో స్వింగ్ బంతులతో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లను ఇబ్బంది పెట్టవచ్చు. ఇది భారత్‌కు కొంత లాభం చేకూర్చవచ్చు.

### ఇరు జట్లు కూడా..

భారత జట్టు ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే మాత్రం వారి బ్యాటింగ్, బౌలింగ్ రెండూ కీలకం కానున్నాయి. ఇంగ్లాండ్ బలమైన బౌలింగ్ లైనప్‌ను ఎదుర్కోవాలి. వర్షం వల్ల ఆటకు అంతరాయం కలిగితే, సమయం పరిమితంగా ఉండటం వల్ల వ్యూహాత్మకంగా ఆడటం మరింత కష్టమవుతుంది. అభిమానులు ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ టెస్ట్ ఫలితం సిరీస్ విజేతను నిర్ణయిస్తుంది. కాబట్టి రెండు జట్లూ కూడా విజయం సాధించాలనే ధీమాతో ఉన్నాయి.

# కంగారూల దేశానికి కుర్ర దళం..భారత్ 19 జట్టు రెడీ



భారత క్రికెట్ నియంత్రణ మండలి తాజాగా ఆస్ట్రేలియా టూర్ కోసం అండర్-19 జట్టును ప్రకటించింది. ఈ టూర్‌లో భారత యువ జట్టు, ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో మూడు వన్డే మ్యాచ్‌లు, రెండు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడనుంది. సెప్టెంబర్ 2025లో జరిగే ఈ సిరీస్ యువ క్రికెటర్లకు తమ సత్తా చాటేందుకు మంచి అవకాశమని చెప్పవచ్చు.

యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ

14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇంగ్లండ్ టూర్‌లో అతడు చూపించిన ప్రతిభ ఈ ఎంపికకు కారణమైంది. ఇంగ్లండ్‌లో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో 3-2 తేడాతో భారత్ విజయం సాధించగా, రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ డ్రాగా ముగిసింది. వైభవ్ లాంటి యువ క్రీడాకారులు ఈ టూర్‌లోనూ తమ ఆటతీరుతో ఆకట్టుకోవాలని ఆశిస్తున్నారు.

ఆయుష్ మాత్రే నాయకత్వం

ఈ టూర్‌కు ఆయుష్ మాత్రే జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ టూర్‌లో కూడా అతడు నాయకత్వ బాధ్యతలు నిర్వర్తించాడు. తన సారథ్యంలో భారత యువ జట్టు ఆకట్టుకునే ప్రదర్శన కనబరిచింది. దీంతో ఆయుష్ నాయకత్వంలో ఆస్ట్రేలియా గడ్డపై భారత యువ క్రికెటర్లు తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

టూర్ షెడ్యూల్

సెప్టెంబర్ 21 నుంచి ఈ టూర్ మొదలు కానుంది. మూడు వన్డే మ్యాచ్‌లు సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు జరగనున్నాయి. అలాగే, మొదటి మల్టీ-డే మ్యాచ్ కూడా ఈ తేదీల్లోనే ఉంటుంది. రెండో మల్టీ-డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి మొదలవుతుంది. ఈ మ్యాచ్‌లన్నీ నార్త్‌లో జరగనుండగా, రెండో మల్టీ-డే మ్యాచ్ మాకేలో ఆడనున్నారు.

జట్టు వివరాలు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, వేదాంత్ త్రివేది, రాహుల్ కుమార్, అభిగ్యాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), ఆర్.ఎస్. అంబ్రిష్, కనిష్క్ చౌహాన్, నామన్ పుష్పక్, హేనిల్ పటేల్, డి. దీపేష్, కిషన్ కుమార్, అన్మోల్‌జీత్ సింగ్,

## పరమ్ సుందరికి పాజిటివ్ బజ్...
# ఈ రొమాంటిక్ మూవీ పై పెరుగుతున్న అంచనాలు



బాలీవుడ్ సినిమాలు మళ్లీ గాడిన పడుతున్నట్లు అనిపిస్తుంది. ఇటీవలే యంగ్ స్టార్స్ నటించిన ‘సయ్యారా’ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూనే ఉంది. లాంగ్ రన్‌లో ఆ సినిమా ఏకంగా రూ.500 కోట్లను క్రాస్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాంతో ముందు ముందు బాలీవుడ్‌లో మరిన్ని రొమాంటిక్ లవ్ స్టోరీ సినిమాలు, రొమాంటిక్ కామెడీ డ్రామా సినిమాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, అవి మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు కూడా ఉన్నాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. ఆ క్రమంలోనే రాబోతున్న మరో రొమాంటిక్ కామెడీ డ్రామా మూవీ ‘పరమ్ సుందరి’. ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహించగా దినేష్ విజన్ నిర్మించారు. ఈ సినిమాను ఆగస్టు 29న భారీ ఎత్తున విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### పరదేశియా పాట వైరల్

బాలీవుడ్ యంగ్ స్టార్ సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ పరమ్ సుందరి సినిమా ఎక్కువ శాతం సౌత్ ఇండియాలో షూట్ చేశారు. అంతే కాకుండా కథ కూడా సౌత్ ఇండియాకు సంబంధించింది అనే వార్తలు వస్తున్నాయి. కనుక బాలీవుడ్‌లోనే కాకుండా ఈ సినిమాను సౌత్ భాషల్లోనూ విడుదల చేస్తే బాగుంటుంది అనే చర్చ నడుస్తోంది. ఇటీవల విడుదలైన పరదేశియా.. అనే పాటకు మంచి స్పందన వచ్చింది. చూడచక్కని విజువల్స్ తో పాటు హీరో సిద్దార్థ్ మల్హోత్రా, జాన్వీ కపూర్ లుక్ ఆకట్టుకున్నాయి. సినిమాపై ఇప్పటికే ఉన్న పాజిటివ్ బజ్‌ను ఈ పాట ఖచ్చితంగా పెంచింది అనడంలో సందేహం లేదు. ఈపాటలో సిద్దార్థ్ మల్హోత్ర లుక్ గురించి ప్రస్తుతం బాలీవుడ్ సర్కిల్స్‌లో ప్రముఖంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో సినిమా హైప్ పెరిగింది.

### పరమ్ సుందరికి పాజిటివ్ బజ్

ఈ మధ్య కాలంలో సిద్దార్థ్ మల్హోత్ర సినిమాల్లో మంచి కంటెంట్ ఉంటుంది అని గతంలోనూ రివ్యూలు వచ్చాయి. ఇప్పుడు మరో మంచి కంటెంట్ ఓరియంటెడ్ రొమాంటిక్ కామెడీ లవ్ స్టోరీతో రాబోతున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమా విడుదలకు ఇంకా దాదాపు నాలుగు వారాల సమయం ఉంది. ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేయడంలో మేకర్స్ సఫలం అయ్యారు. మరికొన్నాళ్లు ఇదే జోరును కొనసాగించగలిగితే ఖచ్చితంగా సినిమా మంచి ఓపెనింగ్స్‌ను దక్కించుకునే అవకాశం ఉంది. ఈ ఏడాది మేటి చిత్రంగా నిలిచిన సయ్యారా సినిమా సరసన నిలవాలంటే మొదటి మూడు నాలుగు రోజుల్లో రూ.100 కోట్లకు మించి వసూళ్లు రాబట్టగలగాల్సి ఉంది. ఇదే స్థాయిలో సినిమాకు పాజిటివ్ బజ్ కొనసాగితే ఆ వసూళ్లు సాధించడం కష్టం ఏమీ కాదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### జాన్వీ కపూర్‌కి హిట్ పడేనా?

ఈ సినిమాను మొదట జులై 25, 2025న విడుదల చేయాలని భావించారు. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేశారు. సినిమా మేకింగ్ దశ నుంచి సిద్దార్థ్, జాన్వీ కపూర్‌ల ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ వచ్చారు. ఆ సమయంలోనే సినిమా గురించి చర్చ జరగడం మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు సినిమాపై ఆసక్తి పెరుగుతూనే వచ్చింది. ఇప్పుడు విడుదల ముందు మేకర్స్ నుంచి వస్తున్న అప్‌డేట్స్ కారణంగా అంచనాలు పెరుగుతూనే ఉన్నాయి. తాజా పాట విడుదల తర్వాత సినిమా మినిమం గ్యారెంటీ అంటూ చాలా మంది సినీ విశ్లేషకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకులు సైతం ఈ సినిమాను చూడ్డం కోసం ఎదురు చూస్తున్నామని సోషల్ మీడియా ద్వారా చెబుతున్నారు. ఈ సినిమాకు సచిన్-జిగర్ సౌండ్ ట్రాక్‌ను కంపోజ్ చేశారు. జాన్వీ కపూర్‌కి ఇది బాలీవుడ్‌లో మొదటి హిట్‌గా నిలుస్తుందా అనేది చూడాలి.

# ఊపిరి ఊయలలాగా.. వార్ 2 రొమాంటిక్ మ్యాజిక్ వార్ 2..



నెక్స్ట్ పాన్ ఇండియా మార్కెట్ ను బ్లాస్ట్ చేయడానికి సిద్దమవుతున్న సినిమా. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ భారీ సినిమాకు భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. వార్ 2.. నెక్స్ట్ పాన్ ఇండియా మార్కెట్ ను బ్లాస్ట్ చేయడానికి సిద్దమవుతున్న సినిమా. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్ రాజ్ ఫిలిమ్స్ నిర్మించిన ఈ భారీ సినిమాకు భారీ స్థాయిలో అంచనాలు నెలకొన్నాయి. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ మొదటిసారి స్క్రీన్ షేర్ చేసుకుంటూ ఉండడంతో సినిమాకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది. ఇక హీరోయిన్ గా కియారా అద్వానీ నటించగా, అగ్ర నిర్మాణ సంస్థ ఆదిత్య చోప్రా ఈ సినిమాను ప్రొడ్యూస్ చేసింది. ఈ మూవీ ఆగస్టు 14న థియేటర్లలోకి రానుంది. %ూశ్రీంశీ =ముం% - బాలీవుడ్ దుస్థితి.. స్టార్ సినిమాకు 1o1 ఆఫర్ తాజాగా ఈ సినిమా నుంచి మొదటి పాట ‘ఊపిరి ఊయలలాగా’ను విడుదల చేశారు. హృతిక్ కియారా కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇందులో హృతిక్ స్టైలిష్ లుక్‌తో పాటు, కియారా గ్లామర్ ఫుల్ ప్రెజెన్స్ అదనపు ఆకర్షణగా నిలిచింది. బాలీవుడ్ మ్యూజిక్ లవర్స్‌కి తెలిసిన కేసరియా బృందం ఈ పాటను రూపొందించడం మరో విశేషం.హిందీలో ఈ పాటకు ప్రీతమ్ మ్యూజిక్ కంపోజ్ చేయగా, అమితాబ్ భట్టాచార్య లిరిక్స్ అందించారు. మ్యూజిక్ లవర్స్‌కు బాగా పరిచయమైన అరిజిత్ సింగ్ ఈ పాటను ఆలపించాడు. తెలుగులో చంద్రబోస్ అందించిన సాహిత్యం, శాశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వాయిస్‌లలో ఈ పాటకు మళ్లీ ప్రత్యేకత తీసుకువచ్చాయి. ఆడియో ఆల్బమ్‌లో ఈ పాట ఇప్పటికే చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇంటర్నెట్‌లో ఈ పాట ట్రెండింగ్‌లో ఉంది. వన్ మిలియన్ వ్యూస్ కూడా దాటేసింది. - స్టార్‌డం కాపాడుకోవడం కోసం యంగ్ హీరో కష్టాలు..! ముఖ్యంగా కియారా అద్వానీ పుట్టినరోజున ఈ పాట విడుదల చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పాటలోని లొకేషన్స్, డ్యాన్స్ మూమెంట్స్ సినిమాటోగ్రఫీతో కలిపి ప్రేక్షకులని ఆకట్టుకునేలా ఉన్నాయి. సినిమాలో ఈ రొమాంటిక్ ట్రాక్ మెయిన్ హైలైట్‌గా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఒకవైపు యాక్షన్, మరోవైపు మెలోడీ.. రెండు వర్గాల ఆడియన్స్‌కి కనెక్ట్ అయ్యేలా వార్ 2 సాంగ్స్ ఉంటాయని మేకర్స్ ధీమాగా ఉన్నారు. సినిమా ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతోంది. ట్రైలర్, సాంగ్స్‌తో భారీగా అంచనాలు పెరిగాయి. హృతిక్-కియారా కాంబో రొమాంటిక్ ఎమోషన్ స్క్రీన్‌పై ఎలా వర్కౌట్ అవుతుందో చూడాలి. ఇక తెలుగులో ఈ సినిమాను సితార

# కింగ్ డమ్ ఇలా చేశారేంటి బాసు..?



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా గురించి అంతా పాజిటివ్ టాక్ నడుస్తుంది. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సినిమా గురించి అంతా పర్వాలేదు అనే టాక్ నడుస్తుంది. ఐతే ఫస్ట్ హాఫ్ బాగుంది సెకండ్ హాఫ్ కాస్త ల్యాగ్ చేశారన్న టాక్ ఉంది. ఐతే అదేమి సినిమా టాక్ కి ఎఫెక్ట్ చేయలేదు. ఐతే సినిమాలో నిరాశ పరచిన పాయింట్ మాత్రం ఒకటి ఉంది. అదే భాగ్య శ్రీ బోర్స్ రోల్. మిస్టర్ బచ్చన్ తో అమ్మడికి మంచి బజ్ రాగా విజయ్ కింగ్ డమ్ తో అమ్మడికి మంచి బ్రేక్ వస్తుందని అనుకున్నారు. కానీ కింగ్ డమ్ చూస్తే కరెక్ట్ గా చెప్పాలంటే భాగ్య శ్రీ సీన్స్ 3, 4 మాత్రమే ఉన్నాయి. - స్టార్‌డం కాపాడుకోవడం కోసం యంగ్ హీరో కష్టాలు..! హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీ.. అసలు హీరో, హీరోయిన్ మధ్య కెమిస్ట్రీనే కుదరలేదు. అంతేకాదు హృదయం లోపల సాంగ్ కూడా తీసేశారు. లెంగ్త్ ఎక్కువవుతుందని ఆ సాంగ్ తీసేసి ఉండొచ్చు కానీ కనీసం భాగ్య శ్రీ ఫ్యాన్స్ కోసం అయినా ఆ ఒక్క సాంగ్ ఉంచితే బాగుండేది. ఐతే గౌతం తన డీటైలింగ్ కి ఎక్కువ టైం తీసుకుని సినిమాలో ఈ సాంగ్ ని ట్రిమ్ చేశాడు. విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ ఇద్దరు లిప్ లాక్ చేసిన సీన్ కూడా ఆ పాటలో ఉంది. సినిమా రిలీజ్ ముందు ఆ సాంగ్ తోనే ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యింది. అలాంటిది సినిమాలో ఆ సీన్ లేకపోవడం ఆడియన్స్ కి షాక్ ఇచ్చింది. విజయ్ దేవరకొండతో గౌతం తిన్ననూరి చేసిన ఈ ప్రయత్నం అయితే బాగానే ఉంది. ఐతే సినిమా ఇంకాస్త జాగ్రత్త పడితే బాగుండేది అనిపిస్తుంది. %ూశ్రీంశీ =ముం% - గ్రేట్ : సోనూ సూద్ కొనసాగిస్తూనే ఉన్నాడు సాంగ్ కూడా తీసేయడం .. భాగ్య శ్రీ బోర్స్ సీన్స్ విషయంలో డైరెక్టర్ ఎలా ఆలోచించాడు అన్నది తెలియదు కానీ ఆమె సీన్స్ కూడా 2, 3 సూపర్ హిట్ అయిన సాంగ్ కూడా తీసేయడం కాస్త డిజప్పాయింట్ చేసింది. సినిమా ప్రమోషనల్ కు ఉపయోగపడిన ఈ సాంగ్ తీరా సినిమాలో లేకపోవడంపై మ్యూజిక్ లవర్స్ కూడా షాక్ అయ్యారు. మరి సినిమా టాక్ బాగుండి సాంగ్ కావాలని ఆడియన్స్ నుంచి రిక్వెస్ట్ వస్తే తప్పకుండా యాడ్ చేస్తారేమో చూడాలి. మళ్లీరావా, జెర్సీ లాంటి సెన్సిబుల్ సినిమాలు తీసిన గౌతం తిన్ననూరి కింగ్ డం లాంటి మాస్ సినిమా చేయడం గొప్ప అటెంప్ట్ అని చెప్పొచ్చు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com